Follow: @ANNTELUGU

ANN తెలుగు


18-01-2025

# మహా పత్రిక

శనివారం, హైదరాబాద్ సంపుటి- 22 సంచిక- 47 పేజీలు-08 వెల-రూ.6

PUBLISHED FROM HYDERABAD | TIRUPATI REGISTERED NUMBER: APTEL/2003/09316 WWW.EPAPER.MAHAADAILY.COM

టాప్ న్యూస్



బీజేపీ గెలిస్తే మహిళలకు

## నెలకు ఫ్రీగా రూ.2,500

- గ్యాస్ సిలిండర్ రూ.500కే, భోజనం రూ.5
- మేనిఫెస్టో విడుదల చేసిన జేపీ నడ్డా

02



పదేళ్ళ నీళ్ళ ద్రోహపాపం

## బీఆర్ఎస్ దే

- భగ్గుమన్న ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి
- కాంగ్రెస్ ప్రభుత్వ పోరాటంతో ట్రిబ్యునల్ నిర్ణయం
- మీరు పోరాడితే అపుడే వాటాలు పెరిగేవి

03




ఇది ముమ్మాటికీ

## కేసీఆర్ విజయమే

- ట్విట్టర్‌లో కవిత, హరీష్ పోస్ట్
- కేసీఆర్ పోరాటానికి ఈ రోజు ఫలితం

03




## అటో.. ఇటో.. ఎటో!

# దానం దారెటో?

సీఎం రేవంత్‌తో పాటు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టేలా దానం మాట్లాడుతుండడం వెనుక బీఆర్ఎస్ నాయకుల ప్రేరణ ఉన్నట్టు అనుమానాలు కలుగుతున్నవి. 'ఫార్ములా ఈ' కార్ రేస్ వ్యవహారంలో అవినీతి జరిగిందని, దాన్ని నిరూపించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తున్న సమయంలో అధికారపార్టీలో ఉన్న దానం నాగేందర్ కేసీఆర్, కేటీఆర్ లకు అనుకూలంగా మాట్లాడుతుండడం ముఖ్యమంత్రి రేవంత్ కు తలనొప్పిగా మారిందని కాంగ్రెస్ వర్గాలు అనుకుంటున్నవి.

సీనియర్ జర్నలిస్ట్ ఎస్కె జకీర్ విశ్లేషణ 4లో



పార్లమెంట్ సమావేశాల

## షెడ్యూల్ ఖరారు

**31 నుండి బడ్జెట్ సమావేశాలు**

ఫిబ్రవరి 1 నుండి బడ్జెట్

07




విశాఖ స్టీల్ ప్లాంట్‌కు

## కేంద్రం శుభవార్త

**రూ.11,440 కోట్ల ప్యాకేజ్**

అధికారికంగా ప్రకటించిన కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్

02



## షేక్ పేటలో అగ్నిప్రమాదం

**రిలయన్స్ ట్రెండ్స్ షాప్ పై అంతస్థులో ప్రమాదం**

02





# పెట్టుబడులు షురూ

సింగపూర్‌లో పర్యటిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి బృందం

సింగపూర్ ఐటీఈతో స్కిల్ యూనివర్సిటీ ఒప్పందం

ఈ నెల 20 వరకు సింగపూర్‌లోనే ముఖ్యమంత్రి

సింగపూర్ విదేశాంగ మంత్రి వివియన్ బాలకృష్ణన్‌తో సీఎం భేటీ



**హైదరాబాద్, మహా:** పెట్టుబడుల వేటలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దూసుకుపోతున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విదేశీ పర్యటన కొనసాగుతోంది. సింగపూర్‌లో సీఎం పర్యటిస్తున్నారు. ఈ పర్యటనలో అక్కడి ది ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్‌తో తెలంగాణలోని యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఒప్పందం చేసుకుంది. ఈ ఒప్పందం సీఎం రేవంత్ రెడ్డి, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు సమక్షంలో జరిగింది. ఈ మేరకు స్కిల్ వర్సిటీ వీసీ, ఐటీఈ డిప్యూటీ డైరెక్టర్ మధ్య ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందంలో భాగంగా ఐటీఈ పాఠ్యాంశాలను స్కిల్ వర్సిటీ ఉపయోగించుకోనుంది. ఈ ఒప్పందంపై యూనివర్సిటీ వీసీ సుబ్బారావు, సింగపూర్ ఐటీఈ ప్రతినిధి బృందం తరపున అకడమిక్ అండ్ అడ్మిన్ సర్వీసెస్ డిప్యూటీ డైరెక్టర్ పర్వేందర్ సింగ్, ఐటీ ఎడ్యుకేషన్ సర్వీసెస్ డిప్యూటీ డైరెక్టర్ ఫాబియన్ చియాంగ్ సంతకాలు చేశారు. త్వరలోనే ఐటీఈ ప్రతినిధి బృందం హైదరాబాద్ ను సందర్శించనుంది. సీఎం రేవంత్ రెడ్డి వెంట ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు, పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్, టీజీఐఐసీ ఎండీ విష్ణువర్ధన్, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, యంగ్ ఇండియా స్కిల్

మిగతా 2లో

ఖమ్మంలో రూ.193 కోట్ల

# కుంభకోణం

**గ్రీన్ లాండ్ వెంచర్‌లో దగా.. ప్రభుత్వం నెత్తిన కుచ్చుటోపీ**

ఖమ్మంలో తవ్వుతున్న కొద్దీ వెలుగుచూస్తున్న అవినీతి

అధికారపార్టీ నేతల ప్రమేయంపైనా ఆరోపణలు

విల్లాలు, ప్లాట్లుగా రిజిస్ట్రేషన్లు.. ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి

ఇప్పటికే సబ్ రిజిస్ట్రార్ సస్పెండ్.. ఖమ్మం జిల్లా రిజిస్ట్రేషన్ శాఖలో అవినీతి అనకొండలు

డబుల్ రిజిస్ట్రేషన్లతో భారీ అవినీతి.. తెరపైకి రోజుకో దందా..

**మహా చేతికి డబుల్ డాక్యుమెంట్లు**

**ఖమ్మం, మహా:** తీగలాగితే డొంక కదులుతోంది. ఖమ్మం జిల్లా రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో అర్ధరాత్రి జరిగిన అక్రమాలు, రాత్రికి రాత్రి యాజమానులకు తెలియకుండా మారిపోయిన పేర్లు.. అడ్డగోలుగా అక్రమంగా సాగిన పందేరం, అధికారులు కొందరు నాయకులు చేసిన అక్రమం ఒక్క ఖమ్మం జిల్లాలోనే కాదు రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేపుతోంది. గ్రీన్ లాండ్ వెంచర్ ప్రాజెక్టులో అనధికారిక రియల్ ఎస్టేట్ లావాదేవీలతో భారీ కుంభకోణం వెలుగులోకి వచ్చింది. ప్రాజెక్ట్‌ను సక్రమంగా పూర్తి చేయక ముందే, విల్లాలను ప్లాట్లుగా రీక్యాలిఫై చేసి, తక్కువ ధరకు విక్రయించడం

మిగతా 2లో





## పెట్టుబడులకు భారత్ స్వర్గధామం

**భవిష్యత్ ఎలక్ట్రిక్ వాహనాలదే..**

- ఎలక్ట్రిక్ మొబిలిటీ రంగానికి భారీ సబ్సిడీలు
- ఫ్రేమ్2 పథకం కింద రూ.8000 కోట్లకు పైగా సబ్సిడీ ఇచ్చాం
- పట్టణీకరణతో ఆటోరంగంలో పురోగతి
- భారత్ మొబిలిటీ ఎక్స్ పో 2025 ప్రారంభించిన మోదీ
- 25కోట్ల వాహనాలకు డిమాండ్ ఉంది

07





## 100 శాతం రుణమాఫీ అయిందని రాసిస్తే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలం రాజీనామా చేస్తాం: కేటీఆర్ సవాల్

**త్వరలోనే చేవెళ్లకు ఉపఎన్నిక**

**రంగారెడ్డి, మహా :** రాష్ట్రంలో ఏ ఒక్క ఊరిలోనైనా వంద శాతం రుణమాఫీ అయిందని రాసిస్తే.. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలమంతా రాజీనామా చేస్తామని సీఎం రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్ విసిరారు. రంగారెడ్డి జిల్లా షాబాద్‌లో ఏర్పాటు చేసిన రైతు సభలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. తెలంగాణలో ఆరు గ్యారెంటీలు అమలు చేశాం.. రుణమాఫీ చేశాను. 100 రోజుల్లో ఇచ్చిన మాట నిలబెట్టుకున్నా.. ఢిల్లీలో కూడా అదే చేస్తానని రేవంత్ రెడ్డి చెబుతున్నాడు. అమ్మకు అన్నం పెట్టనోడు చిన్నమ్మకు బంగారు గాజులు చేయిస్తాడా..? కూట్లో రాయి తీయనోడు.. ఏట్లో రాయి తీస్తాడా..? సీఎం అబద్ధాలు చెప్పొచ్చునా..? ఆరు గ్యారెంటీలలో అర గ్యారెంటీ అమలైంది.. అది కూడా ఫ్రీ బస్సు. మా ఊరికి బస్సే దిక్కు లేదు అని కొందరు లొల్లి పెడుతున్నరు. మీరు తిట్టే తిట్లకు రోషమున్నడు అయితే బకెట్లో నీళ్లు నింపుకుని దాంట్లో దూకి చచ్చిపోతాడు.

మిగతా 2లో

## పొన్నాల లక్ష్మయ్య ఇంట్లో చోరీ

**నగదు, భారీగా ఆభరణాల తస్కరణ**

**హైదరాబాద్, మహా:** మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య ఇంట్లో చోరీ జరిగిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఘటనపై మాజీ మంత్రి దంపతులిద్దరు ఫిలింనగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. రూ.లక్షన్నరతో పాటు భారీగా ఆభరణాలు తస్కరణకు గురయ్యాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇంట్లో పని మనుషులతో సహా ప్రతి ఒక్కరినీ విచారించి పూర్తి వివరాలు సేకరిస్తామని పోలీసులు తెలిపారు. ఇప్పటికే సీసీ కెమెరాల ఆధారాలతో గాలింపు చర్యలు చేపట్టినట్లు చెప్పారు.




## ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం: మంత్రి సీతక్క

- నిర్మల్‌లో జరిగిన కార్యాచరణ ప్రణాళిక సమీక్ష సమావేశానికి హాజరు
- సంక్షేమ పథకాల్లో పేదలకు తొలి ప్రాధాన్యత
- అర్హులందరికీ సంక్షేమ పథకాలు
- ఈ నెల 24 వరకు పూర్తి జాబితా సిద్ధం చేయాలని ఆదేశాలు

06






పాతకార్డులన్నీ బరాబరే..

# లేనోళ్ళకే కొత్త కార్డులు

**పేర్లు కూడా మార్పులు చేర్పులు చేసుకోవొచ్చు**

ప్రతిపక్షాల మాయమాటలు నమ్మొద్దు.. రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**కరీంనగర్, మహా:** రేషన్ కార్డులు అర్హులందరికీ ఇస్తామని, పాతకార్డులన్నీ బరాబర్ అలాగే ఉంటాయని.. వాటిని ఎట్టిపరిస్థితుల్లోనూ తొలగించబోమని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. పాతకార్డులో పేర్ల మార్పులు చేర్పులు కూడా చేసుకోవొచ్చని, లేని వాళ్ళు కొత్త కార్డులు తీసుకొవొచ్చని పేర్కొన్నారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రేషన్ కార్డులను తెలంగాణ వచ్చిన తర్వాత తొలిసారి తమ ప్రభుత్వం అందజేస్తున్నదన్నారు.

మిగతా 2లో



మహా పత్రిక
WWW.MAHAADAILY.COM | జనరల్ వార్తలు | GENERAL NEWS | శనివారం, హైదరాబాద్ | 18-01-2025
ANN తెలుగు



# పాతకార్డులన్నీ బరాబరే..
# లేనోళ్ళకే కొత్త కార్డులు


(మొదటిపేజీ తరువాయి)

జనవరి 26 నుంచి కొత్త కార్డులు ఇవ్వాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఉండగా, ఇంటింటికి వెళ్లి అధికారులు వివరాలు సేకరిస్తున్నారు . లబ్దిదారుల వివరాలను ఎప్పటికప్పుడు డేటా ఎంట్రీ చేస్తున్నారు. ఈనెల 20లోపు సర్వే పూర్తి చేసి లబ్దిదారుల లిస్టు రెడీ చేయనున్నారు. ఈనెల 21 నుంచి 24 వరకు గ్రామ సభలు నిర్వహించి అర్హులైన వారిని ఎంపిక చేయనున్నారు. దీనిపై మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించారు. తెలంగాణలో 2 కోట్ల 81 లక్షల మంది ఉన్నారు. ఇప్పటికే 90 లక్షల రేషన్ కార్డులున్నాయన్నారు. గడిచిన పదేళ్లు రేషన్ కార్డులు లేకుండా, కొత్తగా పెళ్లి అయిన వారు, కొత్త కుటుంబాలు, మార్పులు చేర్పులు, అర్హత ఉండి కొత్త రేషన్ కార్డులు రాని వారికి శుభవార్త అని, పాత రేషన్ కార్డులు తొలగించడం లేదన్నారు. ఈ విషయంలో ఎలాంటి కన్ఫ్యూజన్ లేదని, ఎవరైనా తప్పుడు ప్రచారం చేస్తే దానిని నమ్మవద్దని సూచన చేశారు.

**కొత్త కార్డులు ఇలా**

కుల సర్వే అప్లికేషన్‌ల సమాచారం ఆధారంగా కొత్త రేషన్ కార్డులు ఇస్తున్నట్లు మంత్రి చెప్పుకొచ్చారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు వస్తాయన్నారు. పాత 90 లక్షల రేషన్ కార్డులు చర్చ కాదన్నారు. ఈ విషయంలో ప్రతిపక్షాలు కావాలనే రాజకీయం చేసి రాద్ధాంతం చేస్తున్నాయని దుయ్యబట్టారు. రేషన్ కార్డు అర్హత ఉండి రాకుంటే సంబంధిత అధికారికి, ప్రజా ప్రతినిధులకు విజ్ఞాపన పత్రాలు ఇవ్వాలన్నారు. ఇచ్చిన హామీ ప్రకారం 2 లక్షల లోపు రైతు రుణమాఫీ చేశామన్నారు . రైతు భరోసా 12 వేలు ఇస్తున్నామని, వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరాకు రైతు భరోసా ఇస్తున్నామని తెలిపారు. భూమి లేని రైతు కూలీలకు 12 వేలు ఇవ్వనున్నట్లు చెప్పుకొచ్చారు.

## 100 శాతం రుణమాఫీ అయిందని రాసిస్తే
# బీఆర్ఎస్ ఎమ్మెల్యేలం రాజీనామా చేస్తాం: కేటీఆర్ సవాల్
### త్వరలోనే చేవెళ్లకు ఉపఎన్నిక



(మొదటిపేజీ తరువాయి)

కానీ ఆయన రేవంత్ రెడ్డి.. ఆయనకు రోషం, సిగ్గు లేదు. అబ్బదాలు చెప్పుడు ఆయనకు అలవాటు. ఒక్క మాట అడుగుతున్నా.. ఊర్లల్లో ఒక మాటిస్తే, బాకీ ఇస్తే తిరిగి ఇవ్వకపోతే కేసు పెడుతాం.. 420 కేసు పెడుతాం.. చీటింగ్ చేసిందు అని. మరి ఇన్ని మోసాలు చేసిన కాంగ్రెస్ సర్కార్‌ను విడిచి పెడుదామా..? అని కేటీఆర్ ప్రజలను అడిగారు. రైతులను రుణమాఫీ పేరిట మోసం చేసిండు. రూ. 2 లక్షల రుణాలను మాఫీ చేసేందుకు డిసెంబర్ 9న సంతకం పెడుతా అన్నాడు. కానీ పూర్తిగా రుణమాఫీ కాలేదు. నీకు నిజాయితీ ఉంటే.. నీ సొంతూరు కొండారెడ్డిపల్లెకు పోదాం.. కొడంగల్‌కు పోదాం.. రుణమాఫీ అయిందని చెప్తే రాజీనామా కాదు రాజకీయ సన్యాసం తీసుకుంటానని అసెంబ్లీలో చెప్పాను. ఉలుకు పలుకు లేదు. రాష్ట్రంలో ఏ ఊరికైనా సరే.. డేట్, ప్లేస్, టైమ్ నీ ఇష్టం.. నువ్వు కాకపోతే నీ మంత్రులను పంపించు. వంద శాతం రుణమాఫీ అయిందని రాసిస్తే మొత్తం బీఆర్ఎస్ నేతలు రాజీనామా చేసి పోతాం. చారణా రుణమాఫీ కూడా కాలేదు. కానీ ఇవాళ ఢిల్లీకి పోయి రుణమాఫీ చేసిన అని రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నాడని కేటీఆర్ విమర్శించారు.

# చేవెళ్లలో త్వరలోనే ఉప ఎన్నిక
### కాంగ్రెస్ మోసాలు ఎండగట్టండి
### రంగారెడ్డి జిల్లా షాబాద్ రైతుధర్నాలో కేటీఆర్ వ్యాఖ్యలు

**రంగారెడ్డి, మహా :** చేవెళ్ల నియోజకవర్గంలో త్వరలోనే ఉప ఎన్నిక రాబోతుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఉప ఎన్నికలో కాంగ్రెస్ ప్రభుత్వం మోసాలను రైతులు, ఆడబిడ్డలు ఎండగట్టాలని కేటీఆర్ సూచించారు. రంగారెడ్డి జిల్లా షాబాద్‌లో ఏర్పాటు చేసిన రైతు ధర్నాలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. చేవెళ్ల నియోజకవర్గంలో త్వరలో ఉప ఎన్నిక రాబోతోంది. కేసీఆర్‌కు ఓటేయడంతో ఇక్కడున్న ఎమ్మెల్యే గెలిచిండు. ఇప్పుడు రేవంత్ రెడ్డి సంకలో జొచ్చిండు. అభివృద్ధి కోసం పోయాను అని అంటుండు. ఈ ఏడాదిలో ఏం అభివృద్ధి జరిగింది..? రైతుబంధు, రుణమాఫీ, రైతుబీమా అమలైందా..? ఆడబిడ్డలకు తులం బంగారం, స్కూటీ ఇచ్చావా..? ఏం అభివృద్ధి అయింది.. ఉన్నది పీకింది. ఎన్నికలు వచ్చినప్పుడు చేవెళ్లలోనే కాదు.. పార్టీ మారిన ఎమ్మెల్యేల 10 నియోజకవర్గాల్లో బుద్ధి చెబుదాం. రైతు భరోసా వేయనందుకు, వానాకాలం రైతుబంధు ఎగ్గొట్టినందుకు, రుణమాఫీ మోసం చేసిందుకు, ఆడబిడ్డలకు రూ. 2500 ఇవ్వనందుకు, మా భూమి మాకే ఉండాలన్న పాపానికి 40 మంది రైతులను జైల్లో పెట్టి హింసించినందుకు.. కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెబుదాం. చివరకు వృద్ధులను కూడా మోసం చేసిండు. ఆసరా పెన్షన్లు 4 వేలు ఇవ్వడం లేదు అని కేటీఆర్ ధ్వజమెత్తారు.

### సీఎం నోటికి అదుపులేదు

**రేవంత్ రెడ్డి నోటికి హద్దు లేదు. మందికి పుట్టిన బిడ్డలను మా బిడ్డలు అని చెప్పుకుంటుండు. కేసీఆర్ ఇచ్చిన 44 వేల ఉద్యోగాలను నేను ఇచ్చిన అని చెప్పుకుంటూ మోసం చేస్తున్నాడు. ఇవాళ షాబాద్‌లో జరిగిన ధర్నా మొట్టమొదటి.. మిగతా చోట్ల కూడా ధర్నా చేస్తాం. 70 లక్షల మంది రైతుల పక్షాన, 22 లక్షల మంది కౌలు రైతుల పక్షాన, భూమి లేని నిరుపేదల పక్షాన అడుగుతున్నాం.. ఇచ్చిన మాట నిలబెట్టుకో.. అందరికీ రైతుభరోసా జమ చేయ్.. లేదంటే రేపు పంచాయతీ ఎన్నికల్లో నీ వీపు చింతపండు చేస్తారు మా ఆడబిడ్డులు, రైతులు. ఇది ఆరంభం మాత్రమే.. రైతులకు న్యాయం జరిగే వరకు పోరాడతూనే ఉంటాం.. ఎన్ని కేసులు పెట్టినా.. జైళ్లకు పంపించినా రైతుల పక్షాన పోరాడుతూనే ఉంటామని కేటీఆర్ తేల్చిచెప్పారు. కార్యక్రమంలో సబితా ఇంద్రారెడ్డి, కౌశిక్ రెడ్డి, పట్నం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి, అవినాష్ రెడ్డి, కార్తీక్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.**

# విచారణకు హాజరైన కౌశిక్ రెడ్డి
### 32 ప్రశ్నలకు సమాధానాలు చెప్పా
### కేసులకు భయపడేది లేదు



**హైదరాబాద్:** భాష మార్చుకోవాల్సింది తాను కాదని.. సీఎం రేవంత్ రెడ్డి అంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తనపై అక్రమ కేసులు బనాయిస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. హామీలపై ప్రశ్నిస్తున్నందుకే కేసులు పెడుతున్నారని మండిపడ్డారు. పోలీసు విధులకు ఆటంకం కలిగించారన్న కేసులో మాసబ్‌ట్యాంక్ సీఐ ఎదుట కౌశిక్ రెడ్డి విచారణకు హాజరయ్యారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. పోలీసులు తనను గంటపాటు విచారించారని, 32 ప్రశ్నలు అడిగారన్నారు. అడిగిన ప్రశ్నలనే మళ్లీ అడిగారని చెప్పారు. తాను అన్నింటికీ సమాధానం ఇచ్చానని, తన స్టేట్‌మెంట్‌ను రికార్డ్ చేశారని వెల్లడించారు. రేవంత్ రెడ్డి ఎన్ని కేసులు పెట్టినా భయపడేదే లేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ 420 హామీలు, 6 గ్యారంటీలపై ప్రశ్నిస్తూనే ఉంటానని వెల్లడించారు.

# బీజేపీ గెలిస్తే మహిళలకు నెలకు ఫ్రీగా రూ.2,500

- గ్యాస్ సిలిండర్ రూ.500 కే, భోజనం రూ.5
- మేనిఫెస్టో విడుదల చేసిన జెపి నడ్డా
- ఢిల్లీ ఉచితాలు



**ఢిల్లీ, మహా:** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల కోసం బీజేపీ మేనిఫెస్టో విడుదల చేసింది. శుక్రవారం మధ్యాహ్నం బీజేపీ ఢిల్లీ శాఖ కార్యాలయం వేదికగా 'సంకల్ప్ పత్ర' పేరుతో మేనిఫెస్టోను పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ, మేనిఫెస్టోలోని కీలక వివరాలను వెల్లడించారు. తమ సంకల్ప పత్రం వికసిత ఢిల్లీకి పునాదులు వేస్తుందని నడ్డా తెలిపారు. ప్రస్తుతం ఢిల్లీలో అమల్లో ఉన్న అన్ని సంక్షేమ పథకాలను కొనసాగిస్తామని ఆయన స్పష్టం చేశారు.

**జేపీ నడ్డా ప్రకటించిన కీలక హామీలివీ**

- ఎన్నికల్లో బీజేపీ గెలిస్తే 'మహిళా సమృద్ధి యోజన' ద్వారా ఢిల్లీ మహిళలకు ప్రతినెలా రూ.2,500 ఆర్థిక సాయం.
- ఢిల్లీలో 'ఆయుష్మాన్ భారత్' అమలు. అదనంగా రూ.5 లక్షల హెల్త్ కవర్.
- ఆప్ హయాంలో అమలైన సంక్షేమ పథకాల్లో జరిగిన అవినీతిపై దర్యాప్తు.
- పేద వర్గాలకు చెందిన మహిళలకు రూ.500కే ఎల్‌పీజీ గ్యాస్ సిలిండర్ పంపిణీ.
- హోలీ, దీపావళి పండుగల సందర్భంగా ఒక్కో ఉచిత గ్యాస్ సిలిండర్ పంపిణీ.
- 60 నుంచి 70 ఏళ్లలోపు సీనియర్ సిటిజెన్లకు ప్రతినెలా రూ.2,500 పింఛను.
- 70 ఏళ్లకుపైబడిన వారికి రూ. 3వేల పింఛను.
- ఢిల్లీలోని 'ఝుగ్గిఝోప్డీ' (జేజే) క్లస్టర్లలో అటల్ క్యాంటీన్ల ఏర్పాటు. అక్కడి పేదలకు రూ.5కే పోషకాహారం. జేజే క్లస్టర్లు అంటే అనధికారిక సెటిల్‌మెంట్లు/మురికివాడలు.

## ఖమ్మంలో రూ.193 కోట్ల
# కుంభకోణం

(మొదటిపేజీ తరువాయి)

సంచలనంగా మారింది. ఈ కుంభకోణంలో పలువురు ప్రాజెక్ట్ భాగస్వాములు, రిజిస్ట్రేషన్ కార్యాలయ అధికారుల ప్రమేయం స్పష్టంగా కనబడుతోంది, ఈ కుంభకోణం వల్ల మొత్తం ₹193 కోట్ల విలువైన ఆస్తులను మోసపూరితంగా మార్పిడి చేసినట్లు సమాచారం. ఈ బడా కుంభకోణం వల్ల లింగగూడెం, కొణిజర్ల వంటి ప్రాంతాల అభివృద్ధి ఆగిపోగా, రైతులు.. స్థానికులు లబోదిబోమంటున్నారు. ఈ స్కాంలో అనేకమంది ప్రముఖులు తెరవెనుక ఉన్నట్లు తెలుస్తోంది.

**ప్లాట్లుగా మారిన విల్లాలు**

గ్రీన్లాండ్ వెంచర్‌లో కొన్ని సెమీఫినిష్డ్, ఫుల్లీఫినిష్డ్ విల్లాలు నిర్మాణంలో ఉన్నప్పటికీ, అధికారిక సంతకాల ఆధారంగా ప్లాట్లుగా రిజిస్టర్ చేయబడ్డాయి. సిరి నెంబర్ 166172, 188, 189 సహా ఇతర విల్లాలను ₹3,90,000 లేదా తక్కువగా విలువ చూపించి ప్లాట్లుగా మార్పిడి చేశారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియలో భాగంగా ఫారమ్ 32 పత్రాలు బోగస్ సంతకాలతో తయారు చేసినట్లు గుర్తించారు. సంతకాలలో అధికారిక ప్రామాణికత లేకుండా లావాదేవీలు నమోదయ్యాయి. డాక్యుమెంట్ విలువలో మార్పులు చేశారు. వాస్తవ విలువకు తగ్గకుండా కేవలం 10% లేదా మరింత తక్కువగా డాక్యుమెంట్ విలువను చూపించారు. విల్లా నెంబర్ 134, దీని అసలు డాక్యుమెంట్ విలువ ₹42,45,000 ఉండగా, కేవలం ₹3,90,000కి విక్రయించారు. విల్లా నెంబర్ 108, దీని అసలు విలువ ₹19,86,500 అయినప్పటికీ, ₹3,27,600గా చూపించారు.

**డబుల్ రిజిస్ట్రేషన్ ముసుగులో భూస్వాముల కుంభకోణం**

ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గం, తనికెళ్ళ హైవే ప్రాంతంలో గ్రీన్ ల్యాండ్ వెంచర్ లో జరిగిన భారీ స్కాం ప్రజల మధ్య తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ఈ స్కాంలో, వివిధ వర్గాల నాయకులు, అధికార పార్టీ నేతలు, ఆఫీసర్స్ సహకారంతో డబుల్ రిజిస్ట్రేషన్ లు జరిపి అనేక కుటుంబాలకు నష్టం కలిగించారు. 64 డాక్యుమెంట్స్ ద్వారా చేసిన రిజిస్ట్రేషన్లు, నిర్దేశిత విధులపై తీవ్ర ప్రశ్నలు తలెత్తాయి.

**డబుల్ రిజిస్ట్రేషన్ ఎవరు బాధ్యత వహిస్తారు?**

ఈ వ్యవహారంలో నలుగురు వ్యక్తులు వ్యూహపూర్వకంగా 12 మంది సభ్యుల గ్రీన్ ల్యాండ్ వెంచర్ లో డబుల్ రిజిస్ట్రేషన్ చేశారు. వీరికి సహకరించిన వారు, వైరా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ నిర్వహించిన అధికారులు, ముఖ్యంగా, రిజిస్ట్రేషన్ ప్రక్రియకు కీలక పాత్ర పోషించిన అధికార పార్టీకి చెందిన కార్పొరేషన్ చైర్మన్ వంటి ప్రముఖులు. వీరు, మరికొంతమంది బడా నేతలతో కలిసి సాయంగా రిజిస్ట్రేషన్ ప్రక్రియను మారుస్తూ, అక్రమంగా ఈ రిజిస్ట్రేషన్లు చేశారని ఆరోపణలు ఉన్నాయి.

**వైరా రిజిస్ట్రార్ రామచంద్రయ్యపై ఆరోపణలు**

డబుల్ రిజిస్ట్రేషన్‌లకు, వైరా రిజిస్ట్రార్ రామచంద్రయ్య పూర్తి సహకారం అందించారని సమాచారం. ఆయన మరొక కీలక పాత్ర పోషించినట్లు తెలుస్తోంది. స్థానిక రైతులు, ప్రజలు ఈ చర్యలను తప్పుపట్టినప్పటికీ, రిజిస్ట్రేషన్ అధికారుల నుంచి కేవలం నగదుతో సహా, వారి కుటుంబ సభ్యుల పేర్లతో ల్యాండ్ నజరానా అందుకున్నారని ఆరోపణలు వెల్లువెత్తాయి.

**స్థలం స్వాధీనం. 1.5 లక్షల గజాలు రాత్రికి రాత్రే!**

స్వాధీనం చేసుకున్న స్థలాల విషయంలో, 1.5 లక్షల గజాల స్థలం గృహ నిర్మాణం చేసేందుకు, కుటుంబ సభ్యుల, బంధువుల, మిత్రుల పేర్లతో రాత్రికి రాత్రే రిజిస్ట్రేషన్ చేయడం కలకలం రేపింది. ఇది ప్రజలను ఆందోళనకు గురి చేసింది. ఈ స్థలాలు, అనేక విల్లాలు, వ్యవసాయ భూములు ఆక్రమించి, అవి ఖాళీ స్థలాలుగా చూపించి, రిజిస్ట్రేషన్ చేయడం ఈ వ్యవహారం




మరింత తీవ్రమైనదిగా మారింది.

**రాత్రంతా జరిపిన గుట్టుగా రిజిస్ట్రేషన్**

28.12.2024 శనివారం రాత్రి 8:00 గంటల నుండి, 29.12.2024 తెల్లవారు జామున 3:00 గంటల వరకు, గుట్టుగా రిజిస్ట్రేషన్ నిర్వహించారు. ఈ వ్యవహారం వివరాలు వెలుగులోకి వచ్చాక, అనేక మంది బహిరంగంగా స్పందించి, ఈ అక్రమాలపై పోరాటం చేయాలని నిర్ణయించారు.

**స్థలాల కొనుగోలు దారుల ఆందోళన**

ఈ స్కాంలో కేంద్రీకృతమైన ఆందోళనలు వెంచర్ స్థలాల కొనుగోలు దారుల నుండి వచ్చినవి. వారు నిరాశగా, ఆందోళన చెందుతున్నారు. ఎందుకంటే వారు న్యాయమైన రిజిస్ట్రేషన్లను చేయలేకపోయారు. వారు పెట్టుబడి పెట్టిన స్థలాలపై ఇప్పుడు శంకించాల్సి పరిస్థితి ఏర్పడింది. ఈ అక్రమాలు పూర్తిగా తమ పెట్టుబడికి నష్టం కలిగించే విధంగా ఉన్నాయి. ఈ వ్యవహారం ఇప్పుడు అధికారికంగా విచారణ దశలో ఉంది. అధికారులు, ఈ నేరానికి సంబంధించి మరిన్ని వివరాలు వెలుగులోకి తెచ్చేందుకు దృష్టి పెట్టారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, కార్పొరేషన్ చైర్మన్, ఇతర ప్రముఖ నేతలు ఈ వ్యవహారంలో ఎలా సాయపడారు అన్నదాన్ని పారదర్శకంగా బయటపెట్టేందుకు విచారణలు జరుగుతున్నాయి. ఈ స్కాం నుంచి బాధపడుతున్న స్థలాల కొనుగోలు దారులకు పునరాలోచనలు అవసరం. వారు అన్ని రిజిస్ట్రేషన్ వివరాలను సమీక్షించి, వాస్తవ స్థితిని తెలుసుకోడానికి అధికారులకు సమాచారాన్ని అందించవలసి ఉంటుంది. ఈ స్కాంను పూర్తిగా విచారించే వరకు, సంబంధిత అధికారులకు పెద్ద బాధ్యతగా వ్యవహరించాల్సి ఉంది. ఇక బాధితులను సకాలంలో న్యాయసహాయం అందించి, స్కాంపై ఎలాంటి చర్యలు తీసుకోవడం అనేది అనివార్యంగా మారింది.

**గ్రీన్లాండ్ వెంచర్ కుంభకోణం**

గ్రీన్లాండ్ వెంచర్ ప్రాజెక్టులో అనధికారిక రియల్ ఎస్టేట్ లావాదేవీలతో భారీ కుంభకోణం వెలుగులోకి వచ్చింది. ప్రాజెక్ట్‌ను సక్రమంగా పూర్తి చేయకముందే, విల్లాలను ప్లాట్లుగా రీక్వాలిఫై చేసి, తక్కువ ధరకు విక్రయించడం గమనార్హం. ఈ కుంభకోణంలో పలువురు ప్రాజెక్ట్ భాగస్వాములు, రిజిస్ట్రేషన్ కార్యాలయ అధికారుల ప్రమేయం అనుమానంగా ఉంది.

**ప్లాట్లుగా మారిన విల్లాలు**

గ్రీన్లాండ్ వెంచర్‌లో కొన్ని సెమీఫినిష్డ్, ఫుల్లీఫినిష్డ్ విల్లాలు నిర్మాణంలో ఉన్నప్పటికీ, అధికారిక సంతకాల ఆధారంగా ప్లాట్లుగా రిజిస్టర్ చేయబడ్డాయి. సిరి నెంబర్ 166172, 188, 189 సహా ఇతర విల్లాలను ₹3,90,000 లేదా తక్కువగా విలువ చూపించి ప్లాట్లుగా మార్పిడి చేశారు.

ALL THE BELOW MENTIONED DOCUMENTS WERE ILLEGALLY REGISTRERD ON 28.12.2024 SATURDA

| SI.NO | PERSON WHO PURCHASED ILLEGALLY | DOC. No./YEAR | PLOTS IN INDRAPRASTHA | EXTENT IN SQ.YARDS | DOCUMENT VALUE | MENTIONED CHEQUE NOS |
|---|---|---|---|---|---|---|
| 1 | VALLURU BASAVAIAH CHOWDARY, S/O. KESHAVA RAO Age: 78, H.No. 62-2-25, Valluru Keshava Street, Near Ramalayam temple, Patamata Lanka, Vijayawada, NTR District. Cell No. 9848111212 | 4389/2024 | 33, 34, 36, 62 | 2190.16 | 2848000.00 | HDFC BANK CH.NO. 000013, , BENJ CIRCLE, VIJAYAWADA |
| 2 | GADDE RAMESH S/O. SHANKARA RAO Age: 63, R/o. Plot No. 104, Sloka Residency, Teachers Colony, Funtimes Club Road, Patamata, Vijayawada, NTR District. | 4390/2024 | 22, 244 | 1200.00 | 1560000.00 | ICICI BANK CH.NO. 000442, GURUNANAK NAGAR, VIJAYAWADA |
| 3 | GUTTIKONDA SUBHASH CHANDRA BOSE S/O. SAMBASHIVA RAO (LATE) Age: 60, H.No. 40-1-96, Kanna Nagar, Benj Circle, Vijayawada, NTR District, | 4391/2024 | 312 TO 321 | 2000.00 | 2600000.00 | INDIAN BANK CH.NO. 684440, GURUNANAK NAGAR, VIJAYAWADA |
| 4 | SUBRAMANYAKUMAR YELESHWARAPU S/O. Y.V.E. MITHRA, Age: 46, H.No. 32-4-5, Flat No. 501, B-Block, Royal Residency, Mogalarajapuram, Vijayawada, NTR District. Cell No. 9491944144 | 4392/2024 | 291 307 TO 311 322 TO 326 | 2222.22 | 2890000.00 | AXIS BANK CH.NO. 000216, GUNADALA, AP, VIJAYAWADA |
| 5 | SUBRAMANYAKUMAR YELESHWARAPU S/O. Y.V.E. MITHRA Age: 46, H.No. 32-4-5, Flat No. 501, B-Block, Royal Residency, Mogalarajapuram, Vijayawada, NTR District. Cell No. 9491944144 | 4393/2024 | 91, 92, 97, 119, 242 | 1432.80 | 1863000.00 | AXIS BANK CH.NO. 000215, GUNADALA, AP, VIJAYAWADA |

### ఫారమ్ 32లో మోసపూరిత వివరాలు

**రిజిస్ట్రేషన్ ప్రక్రియలో భాగంగా ఫారమ్ 32 పత్రాలు బోగస్ సంతకాలతో తయారు చేసినట్లు గుర్తించారు. సంతకాలలో అధికారిక ప్రామాణికత లేకుండా లావాదేవీలు నమోదయ్యాయి. డాక్యుమెంట్ విలువలో మార్పులు వాస్తవ విలువకు తగ్గకుండా కేవలం 10% లేదా మరింత తక్కువగా డాక్యుమెంట్ విలువను చూపించారు. విల్లా నెంబర్ 134, దీని అసలు డాక్యుమెంట్ విలువ ₹42,45,000 ఉండగా, కేవలం ₹3,90,000కి విక్రయించారు. విల్లా నెంబర్ 108, దీని అసలు విలువ ₹19,86,500 అయినప్పటికీ, ₹3,27,600గా చూపించారు.**

**అనుమానాస్పద రిజిస్ట్రేషన్లు**

లావాదేవీలు 2024 డిసెంబర్ 28వ తేదీ రాత్రి 8 గంటల నుంచి 2024 డిసెంబర్ 29వ తేదీ ఉదయం 3 గంటల మధ్య జరుగాయి. ఈ సమయాల్లో అనుమతి లేకుండా విల్లాలను ప్లాట్లుగా మార్పిడి చేశారు.

**ప్రముఖ నిందితులు**

చల్లగుండ్ల భగవంత్ రావు, కర్నాటి దుర్గ శ్రీనివాస రావు, గోలి ప్రియాంక, మరియు ఇతరులు ప్రధాన నిందితులుగా గుర్తింపు. వీరంతా అగ్రిగేటర్ కంపెనీలతో సంబంధం కలిగి ఉన్నట్లు తేలింది.

**స్థానిక గ్రామాల ప్రభావం**

ఈ కుంభకోణం వల్ల లింగగూడెం, కోనిజర్ల వంటి ప్రాంతాల అభివృద్ధి ఆగిపోయింది. గ్రామస్తులు భూములను తక్కువ ధరలకు కోల్పోయి ఆర్థికంగా నష్టపోయారు. ఈ కుంభకోణం వల్ల మొత్తం ₹193 కోట్ల విలువైన ఆస్తులను మోసపూరితంగా మార్పిడి చేసినట్లు సమాచారం.

# విశాఖ స్టీల్ ప్లాంట్‌కు కేంద్రం శుభవార్త




**విశాఖపట్నం, జనవరి 17:** విశాఖ స్టీల్ ప్లాంట్‌కు కేంద్రం శుభవార్త చెప్పింది. స్టీల్ ప్లాంట్‌కు రూ.11,440 కోట్ల ఆర్థిక ప్యాకేజీని కేంద్రం ప్రకటించింది. ఈ విషయాన్ని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ అధికారికంగా వెల్లడించారు. ఇటీవల ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని కలిసినప్పుడు స్టీల్ ప్లాంట్‌కు ఆర్థిక ప్యాకేజ్ ఇవ్వాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కోరారు. ఈ క్రమంలో స్టీల్ ప్లాంట్ ఆపరేషనల్ పేమెంట్స్ కోసం రూ.11,440 కోట్ల ఆర్థిక ప్యాకేజ్ ప్రకటించింది కేంద్ర ప్రభుత్వం. వైజాగ్ స్టీల్ ప్లాంట్‌కు ఆర్థిక ప్యాకేజీని ప్రకటించినందుకు గాను ప్రధాని మోదీకి ఎక్స్ వేదికగా కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు ధన్యవాదాలు తెలిపారు.

**ఫలించిన చంద్రబాబు కృషి**

చంద్రబాబు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి విశాఖ ఉక్కుపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఢిల్లీకి వెళ్లిన ప్రతీసారీ కూడా ప్రధాని మోదీ, ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్, ఉక్కుశాఖ మంత్రి కుమార స్వామితో సమావేశమై స్టీల్ ప్లాంట్ పునరుద్ధరణ కోసం చర్చలు జరుపుతూనే ఉన్నారు. ఇటీవల ప్రధాన మంత్రిని కలిసినప్పుడు కూడా విశాఖ ఉక్కు పరిశ్రమకు అవసరమైన ఆర్థిక సహాయం కావాలని చంద్రబాబు కోరారు. దీనిపై విభిన్నకోణాల్లో చర్చలు జరిపిన తర్వాత కేంద్ర ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ ఈ ప్యాకేజీని ఆమోదించింది. ఏటా 7.3 మిలియన్ టన్నుల ఉక్కు ఉత్పత్తి సామర్థ్యం ఉన్న విశాఖ ఉక్కు కర్మాగారాం 2023 24లో రూ. 4548.86 కోట్లు, అలాగే 202223లో రూ.2858.74 కోట్ల నష్టాన్ని చవిచూసింది. ఈ క్రమంలో వర్కింగ్ క్యాపిటల్ కోసం చేసిన అప్పులు పెరగడంతో ఈ పరిశ్రమకు నష్టాలు వెంటాడాయి. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే స్టీల్ ప్లాంట్ పైన ప్రత్యేకంగా ఫోకస్ పెట్టడం, సీఎం చంద్రబాబు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడంతో కేంద్రం ప్రభుత్వం ప్రత్యేక ఆర్థిక ప్రకటనతో ముందడుగు పడినట్లైంది. ఈ ప్రకటనతో స్టీల్ ఫ్యాక్టరీకి సంబంధించి ప్రైవేటీకరణ అంశం వెనక్కి వెళ్లిందని చెప్పుకోవచ్చు. దీనిపై మరింత స్పష్టత రావాల్సి ఉంది.

# షేక్ పేటలో అగ్నిప్రమాదం
### రిలయన్స్ ట్రెండ్స్ షాప్ పై అంతస్థులో ప్రమాదం

**హైదరాబాద్, మహా:** హైదరాబాద్‌లోని షేక్‌పేట్ భారీ అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. శుక్రవారం ఉదయం ఐదున్నర గంటలకు ఈ ఘటన చోటు చేసుకుంది. షేక్‌పేట్‌లోని రిలయన్స్ ట్రెండ్స్ షాపు ఉన్న బిల్డింగ్‌లో ఈ ఘటన జరిగింది. అదే బిల్డింగ్ లో సెకండ్ ఫ్లోర్‌లోవున్న ఆకాష్ ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూట్‌లో తొలుత మంటలు చెలరేగాయి.అక్కడి నుంచి పైఅంతస్తులకు మంటలు వ్యాపించాయి. ప్రమాదం గురించి సమాచారం అందుకున్న వెంటనే చుట్టు పక్కల ప్రాంతాల నుంచి ఫైర్ ఇంజన్లు అక్కడికి చేరుకున్నాయి. దాదాపు మూడు గంటలపాటు శ్రమించి మంటలను అదుపులోకి తెచ్చాయి. ప్రమాద సమయంలో బిల్డింగ్‌లో ముగ్గురు వ్యక్తులున్నారు. వారిని సురక్షితంగా కాపాడారు ఫైర్ సిబ్బంది. ఈ ఘటనపై జిల్లా ఫైర్ ఆఫీసర్ స్పందించారు. సెకండ్ ఫ్లోర్‌లో అధికంగా ఫర్నిచర్ ఉండడంతో పైఅంతస్థుల వరకు మంటలు వ్యాపించాయన్నారు. ఇంకా లోపల ఎవరైనా ఉన్నారా అనేదానిపై తనిఖీ చేస్తున్నట్లు చెప్పుకొచ్చారు. అగ్నిప్రమాదం ఎలా జరిగింది? అనేదానిపై విచారణ మొదలైంది. షార్ట్ సర్క్యూట్ కారణమా? లేక మరేమైనా జరిగిందా? అనేదానిపై అధికారులు లోతుగా విచారణ మొదలుపెట్టారు .

# పెట్టుబడులు షురూ

(మొదటిపేజీ తరువాయి)



యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ వీఎల్ వీ ఎస్ఎస్ సుబ్బా రావు ఉన్నారు.

**సింగపూర్ విదేశాంగ మంత్రితో సీఎం రేవంత్ భేటీ**

సీఎం రేవంత్ విదేశీ పర్యటన నేపథ్యంలో శుక్రవారం ఉదయం సింగపూర్ విదేశాంగ మంత్రి వివియన్ బాలకృష్ణన్‌తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. గ్రీన్ ఎనర్జీ, మూసీ పునరుజ్జీవనం, విద్య, పర్యాటకం, నైపుణ్య నిర్మాణం, ఐటీపై వారు చర్చించారు. ఈ భేటీలో సీఎంతో పాటు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు, ఆ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్ పాల్గొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి పెట్టుబడులే లక్ష్యంగా తన బృందంతో విదేశాల్లో పర్యటిస్తున్నారు. శుక్రవారం స్కిల్ యూనివర్సిటీతో భాగస్వామ్యంపై ఒప్పందాలతో పాటు పెట్టుబడులపై సింగపూర్ పారిశ్రామిక వేత్తలతో చర్చిస్తున్నారు. ఈనెల 20న అక్కడి నుంచి స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరిగే ప్రపంచ ఆర్థిక ఫోరం సదస్సులో సీఎం రేవంత్ రెడ్డి తన బృందంతో పాల్గొననున్నారు. అలాగే ప్రముఖ కంపెనీలతో సంప్రదింపులు జరపనున్నారు. ఈ పర్యటనలో నేపథ్యంలో రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు పస్తాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విశ్వాసంతో ఉన్నారు.

**తొలి అడుగు సక్సెస్**

తెలంగాణలో ప్రతిష్ఠాత్మకంగా నిర్మించాలని తలపెట్టిన స్కిల్ డెవలప్మెంట్ యూనివర్శిటీకి మరిన్ని వనరుల్ని, సదుపాయాల్ని అందించాలని బలంగా భావిస్తున్న రేవంత్.. తొలి అడుగు అక్కడి నుంచే ప్రారంభించారు. తన కలల ప్రాజెక్టును మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దేందుకు.. అక్కడి ఆధునిక నైపుణ్య శిక్షణ, వసతులు, నైపుణ్యాల అభివృద్ధిపై పరిశోధన వంటి అంశాలను గమనించింది. ఐటీఈలో పర్యటించిన తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం అక్కడ శిక్షణను అందిస్తున్న దాదాపు 20 రంగాలకు చెందిన నిపుణులు, కాలేజీ సిబ్బందిని కలిసి వివిధ అంశాలపై చర్చించారు. అనేక విషయాలను అడిగి తెలుసుకున్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ప్రత్యేకంగా చర్చలు జరిపిన సింగపూర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్ – ఐటీఈ ఉన్నతాధికారులు.. రాష్ట్రానికి రావడానికి ఆసక్తి కనబర్చారు. హైదరాబాదులో సర్వ హంగులతో, సకల సదుపాయాలతో నిర్మించనున్న ఫోర్త్ సిటీలో సీఎం రేవంత్ రెడ్డి డ్రీమ్ స్కిల్ డెవలప్మెంట్ యూనివర్శిటీ గురించి.. ఐటీ మంత్రి శ్రీధర్ బాబు వివరించారు. ఈ యూనివర్శిటీ అందించే కోర్సులు, వివిధ రంగాల్లో యువతకు ఉపాధి కల్పించేలా.. మార్కెట్ డిమాండ్ కు అనుగుణంగా నైపుణ్యాల శిక్షణకు సహాయ సహకారాలు అందించాల్సిందిగా సీఎం రేవంత్ రెడ్డి కోరారు. నైపుణ్యాల అభివృద్ధి - శిక్షణలో భాగస్వామ్యం కోసం పరస్పర సహకారం అందించాలని కోరారు. సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తితో ఐటీఈ ప్రతినిధి బృందం సానుకూలంగా స్పందించింది. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీతో కలిసి పని చేసేందుకు సంసిద్ధతను వ్యక్తం చేసింది. భారత్ లోని భారీ ఎత్తున ఉన్న యువతరానికి నైపుణ్యాల్ని అందించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని సంతోషం వ్యక్తం చేశారు. తెలంగాణ రైజింగ్, సింగపూర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్ చర్చల తర్వాత నైపుణ్యాల అభివృద్ధిలో కలిసి పని చేసేందుకు ఐటీఈ, స్కిల్ యూనివర్శిటీ పరస్పర అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నాయి. దీంతో.. సీఎం రేవంత్ రెడ్డి ఈ యూనివర్శిటీని అన్ని వసతులతో తీర్చిదిద్దాలని ఆలోచిస్తున్న నేపథ్యంలో.. అంతర్జాతీయంగా ఉత్తమంగా ఉన్న వనరుల్ని తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు.

## ఇది ముమ్మాటికీ కేసీఆర్ విజయమే

**ట్విట్టర్‌లో కవిత, హరీష్ పోస్ట్**

**కేసీఆర్ పోరాటానికి ఈరోజు ఫలితం**



**మహా:** కృష్ణా జలాల కేటాయింపు విషయంలో 1956 అంత రాష్ట్ర జలవివాదాల చట్టం సెక్షన్ 3 ప్రకారం వాదనలు వింటామని బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ ఇచ్చిన మధ్యంతర ఆదేశాలపై మంత్రి హరీశ్ రావు హర్షం వ్యక్తం చేసారు. పదేళ్ల పాటు నిర్విరామంగా కేసీఆర్ చేసిన పోరాటానికి వచ్చిన ఫలితమే బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ తాజా ఉత్తర్వులని పేర్కొన్నారు. ఇది కేసీఆర్ ప్రభుత్వం పట్టుబట్టి సాధించిన విజయంగా అభివర్ణించారు. కృష్ణా జలాల కేటాయింపులు రాష్ట్రాల వారీగా ఉండాలి తప్ప ప్రాజెక్టుల వారీగా ఉండకూడదని మొదటి నుంచి కేసీఆర్ చేసిన వాదనతో ఎట్టకేలకు బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ ఏకీభవించిందన్నారు.

**కేసీఆర్ కృషి ఫలించింది**

ఈ అంశంపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సైతం స్పందించారు. బీడుబడ్డ తెలంగాణ భూములకు కృష్ణా జలాలను మళ్లించాలని ఉద్యమ నేత కేసీఆర్ గారు చేసిన కృషి ఫలించిందన్నారు. కృష్ణా నీళ్లలో మా వాటా మాకే అని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చేసిన పోరాట ఫలాలు అందుకోవడం ఎంతో దూరంలో లేదన్నారు. రాష్ట్రాల వారీగా నీటి కేటాయింపులపై విచారణ జరపాలని గత పదేళ్లుగా కేసీఆర్ చేసిన వాదనకే బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ మొగ్గు చూపడం సంతోషకరమన్నారు. ఇది బీఆర్ఎస్ పార్టీ, తెలంగాణ ప్రజల విజయమన్నారు. ఈ మేరకు ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు కవిత.

## పదేళ్ళ నీళ్ళ ద్రోహపాపం బీఆర్ఎస్ దే



**హైదరాబాద్, మహా:** తెలంగాణ రాష్ట్రానికి పదేళ్ళపాటు నీళ్ళ విషయంలో ద్రోహం చేసిన పాపం బీఆర్ఎస్ దేనని ఇరిగేషన్ శాఖా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కృష్ణా జలాలను పదేండ్లుగా పట్టించుకోని బీఆర్ఎస్ లీడర్లు ఇప్పుడు నీతులు వల్లిస్తున్నారన్నారు. కృష్ణా జలాల నదీ వివాదానికి సంబంధించి తెలంగాణలో ఉన్న పరివాహక ప్రాంతం, ఆయకట్టు ఆధారంగా వాటాలు పెరగాలని కాంగ్రెస్ పార్టీ తొలినుంచి పోరాటం చేస్తూ వస్తోందన్నారు. నదీ జలాల వాటాలు దక్కించుకోవడంలో తొలి పదేండ్ల పాటు రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ఘోరంగా విఫలమైందని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన కొద్ది నెలలకే 2015 జూన్లో అప్పటి టీఆర్ఎస్ ప్రభుత్వం ఏపీ ప్రభుత్వంతో వాటాల వినియోగానికి సంబంధించి ఒప్పందం చేసుకుందన్నారు. ఉమ్మడి ఏపీకి కేటాయించిన 811 టీఎంసీల్లో తెలంగాకు 299, ఏపీకి 512 టీఎంసీలు వాడుకునేలా ఒప్పందం చేసుకొని రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెట్టిందని, బీఆర్ఎస్ ప్రభుత్వం చేసుకున్న ఈ చీకటి ఒప్పందంతోనే తెలంగాణ తీరని అన్యాయం జరిగిందన్నారు. ఈ తాత్కాలిక కేటాయింపులపై ప్రతి ఏడాది సంతకాలు చేసింది బీఆర్ఎస్ లీడర్లు కాదా..? అని ఆయన ప్రశ్నించారు. కృష్ణా జలాల వాటాలను తేల్చాలని పోరాటం చేయకుండా ఎందుకు తాత్కాలిక కేటాయింపులకు సంతకాలు చేశారన్నారు. కృష్ణా జలాలపై మీరు ఆడిన నాటకాలను అసెంబ్లీలో నిలదీసి కాంగ్రెస్ ప్రభుత్వం శ్వేత పత్రం విడుదల చేసిందన్నారు.

**కాంగ్రెస్ ఒత్తిడితోనే..**

మొత్తం 811 టీఎంసీల్లో ఏపీకి 70 శాతం, తెలంగాణకు 30 శాతం బీఆర్ఎస్ ఒప్పుకొని అన్యాయం చేస్తే... కృష్ణా జలాల్లో తెలంగాణకు 70 శాతం వాటా రావాలని, ఏపీకి 30 శాతం కేటాయించాలనే వాదనను లేవనెత్తింది కాంగ్రెస్ ప్రభుత్వం. భౌగోళికంగా నదీ పరివాహక ప్రాంతానికి అనుగుణంగా, అంతర్జాతీయ నీటి ఒప్పందాల ప్రకారం తెలంగాణకు రావాల్సిన నీటి వాటాల కోసం పట్టుబట్టింది, కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమే. తెలంగాణకు దక్కాల్సిన వాటా విషయంలో బీఆర్ఎస్ ప్రభుత్వం వైఖరిని కాంగ్రెస్ నిలదీసినందుకే సెక్షన్ (3) అంశం తెరపైకి వచ్చింది. ఎన్నికలకు కొద్ది రోజుల ముందు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం టెర్మ్స్ ఆఫ్ రిఫరెన్స్ (టీఓఆర్)కు ఓకే చెప్పింది. నదీ జలాల వాటాలను తేల్చకుండా జాప్యం జరగడంలో బీఆర్ఎస్ ప్రధాన దోషి. వాళ్ల హయాంలో తెలంగాణకు అన్యాయం.. ద్రోహం జరిగింది అని ఉత్తమ్ మండిపడ్డారు.

## సింహం అవ్వాలని ప్రతీ కుక్కకీ ఉంటది

**అవును.. ఈజన్మలోనే తెలుసుకుంటావ్**

**మంచు వారి ముంచుడు లొల్లి.. రెచ్చిపోయిన విష్ణు, మనోజ్**



**మహా:** మంచు కుటుంబంలో మంటలు ఆరడం ఏమో కాని ఎగిసి ఎగిసి పడుతున్నాయి. తాజాగా మంచు మనోజ్ తన సోదరుడు మంచు విష్ణుపై పరోక్షంగా దారుణంగా విరుచుకుపడ్డాడు. ఆయన తాజాగా తన ట్విట్టర్ అకౌంట్ ద్వారా పోస్టు చేస్తూ .. "కన్నప్ప సినిమాలో రెబల్ స్టార్ కృష్ణం రాజు గారిలాగా సింహం అవ్వాలని అని ప్రతి ఫ్రాడ్ కుక్కకి ఉంటుంది, ఈ విషయం నువ్వు ఇదే జన్మలో తెలుసుకుంటావ్" అని రాస్తూ కృష్ణంరాజు నటించిన తాండ్రపాపారాయుడు, భక్తకన్నప్ప, బొబ్బిలి బ్రహ్మన్న పోస్టర్లను షేర్ చేశాడు. విస్మిత్ అనే హ్యాష్‌ట్యాగ్ జోడించి.. ఆయన హాలీవుడ్ ప్రాజెక్టు అనేది క్లూ అంటూ ఎవరిని ఉద్దేశించి ఈ పోస్టు పెట్టాడో క్లియర్ గా మెన్షన్ చేశాడు. అయితే అంతకు ముందు మంచు విష్ణు.. మోహన్ బాబు 'రౌడీ' చిత్రంలోని ''సింహం అవ్వాలని ప్రతి కుక్కకీ ఉంటుంది. కానీ, వీధిలో మొరగడానికి, అడవిలో గర్జించడానికి ఉన్న తేడా కనీసం వచ్చే జన్మలో అయినా తెలుసుకుంటావన్న ఆశ'' అనే డైలాగ్ షేర్ చేశాడు. ఇది పోస్టు చేసిన కొన్ని నిమిషాలకే మనోజ్ ఈ పోస్టు పెట్టడం విశేషం. కొందరు మొదట విష్ణు.. మనోజ్ ని ఉద్దేశించి ఈ పోస్టు పెట్టాడని భావిస్తున్నారు.

## రాష్ట్రంలోని సీడ్ కంపెనీల ప్రతినిధులతో రైతు కమిషన్ సమావేశం

**హైదరాబాద్, మహా:** రాష్ట్రంలోని సీడ్ కంపెనీల ప్రతినిధులతో రైతు కమిషన్ సమావేశం శుక్రవారం సమావేశమైంది. సమావేశానికి హాజరైన రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి, సభ్యులు కెవిఎన్ రెడ్డి, రాంరెడ్డి గోపాల్ రెడ్డి, భవానీ రెడ్డి, రాములు నాయక్, గడుగు గంగాధర్, సీడ్ కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డి, సీడ్ కంపెనీల ప్రతినిధులు, వ్యవసాయ శాఖ, హార్టికల్చర్ డిపార్టుమెంట్ అధికారులు పాల్గొన్నారు. రాష్ట్రంలో నకిలీ విత్తనాల వలన రైతులు ఏవిధంగా నష్టపోతున్నారో చర్చించారు. విత్తనాలను అరికట్టడంలో సీడ్ కంపెనీలు భాగస్వాములు కావాలని కమిషన్ కోరింది. రాష్ట్రంలో వరి సాగు విస్తీర్ణం పెరిగిందని, రాష్ట్ర సర్కార్ సన్నాలకు బోనస్ ఇవ్వడంతో రైతులు పంటసాగు విస్తీర్ణం పెంచారని, వరితోపాటు ఇతర పంటల విత్తనాల విషయంలో కూడా సీడ్ కంపెనీలు జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. సీడ్ కంపెనీలు విత్తన తయారీలో ఎదురవుతున్న సవాళ్ళను కమిషన్ దృష్టికి తీసుకొచ్చారు

## సంపూర్ణంగా సబ్ ప్లాన్ నిధుల వినియోగం

**ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం ప్రకారం ఖర్చు చేయాలి**

**శాఖల వారీగా ప్రతినెలా ఖర్చు వివరాలు వెల్లడించాలి.. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**




**హైదరాబాద్, మహా:** ప్రతి శాఖలో ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం ప్రకారం నిధులు సకాలంలో ఖర్చు చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. శుక్రవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం అమలు తీరుపై వివిధ శాఖల ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశంలో సమావేశం నిర్వహించారు. సబ్ ప్లాన్ చట్టం ప్రకారం శాఖల వారీగా చేసిన ఖర్చు వివరాలను ప్రతి నెల రోజులకు ఒకసారి వెల్లడించాలని అధికారులను ఆదేశించారు. ఉన్న నిధులను సంపూర్ణ స్థాయిలో వినియోగించాలని కోరారు. సబ్ ప్లాన్ చట్టం ప్రకారం చేస్తున్న వ్యయం ఆయా వర్గాల్లో ఆదాయం బాగా పెరిగేలా, ఆస్తులు మరింత సమర్థవంతంగా నిర్వహించేలా అధికారులు ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. వీటికి సంబంధించిన పూర్తి వివరాలతో ఈనెల 23న నిర్వహించబోయే సమావేశానికి రావాలని అధికారులను కోరారు. సబ్ ప్లాన్ చట్టం కోటా ప్రకారం ఇప్పటివరకు నిధులు ఖర్చు చేయని శాఖల అధికారులు రాబోయే రెండు నెలల్లో లక్ష్యాన్ని చేరుకునేందుకు ఎటువంటి ప్రణాళికలు సిద్ధం చేసుకున్నారని ఆయా శాఖ అధికారులను ప్రశ్నించారు. బడ్జెట్ యేతర నిధులు ఖర్చు చేసే సమయంలో ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం ప్రకారం జనాభా దామాషా లో నిధుల ఖర్చు జరిగిందా? లేదా? అందుకు సంబంధించిన సంపూర్ణ సమాచారం అందించాలని అధికారులను ఆదేశించారు.

**అటవీభూముల్లో సోలార్ పవర్**

అటవీ భూముల్లో సోలార్ పవర్ ద్వారా మోటార్లు వినియోగించడం. ఆయా భూముల్లో వెదురు, అవకాడో, పామాయిల్ వంటి వాటితోపాటు అంతర పంటల సాగు ప్రాజెక్టులు డిజైన్ చేయాలని అధికారులను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశించారు. ఉపాధి హామీ పథకం పనులను అనుసంధానం చేసుకోవాలని సూచించారు. ఈ ప్రయత్నం ద్వారా అడవులను సంరక్షించడంతోపాటు ఆదివాసి, గిరిజన రైతులకు ఆదాయాలు పెరుగుతాయని తెలిపారు. మూసి పునర్జీవనం కార్యక్రమంలో నిర్వాసితులవుతున్న ఎస్సీ, ఎస్టీ మహిళలను గుర్తించి స్వయం సహాయక సంఘ సభ్యులుగా చేర్పించి వారికి వడ్డీ లేని రుణాలు అందించి వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దాలని ఆదేశించారు. పట్టణ ప్రాంతాల్లో ఎస్సీ, ఎస్టీలకు స్వయం ఉపాధి పథకాలు విస్తృతంగా అందుబాటులోకి తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా మున్సిపాలిటీలు, గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో రవాణా వాహనాలు, క్లీనింగ్ యంత్రాలు ఆయా వర్గాలకు అందించాలని సూచించారు.ఇందిర జల ప్రభ, మరమ్మతులకు గురైన ఎత్తిపోతల పథకాలను పునరుద్ధరించి ఎస్సీ, ఎస్టీ రైతులకు ఆర్థిక చేయూతను అందించాలన్నారు. ఆర్థిక సంవత్సరంలో సబ్ ప్లాన్ చట్టం ప్రకారం నిధులు ఖర్చు చేసేందుకు వివిధ శాఖల ప్రిన్సిపల్ సెక్రటరీలతో ఎస్సీ, ఎస్టీ శాఖల ప్రిన్సిపల్ సెక్రటరీలు సమావేశమై ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. సమావేశంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీలు రామకృష్ణారావు, వికాస్ రాజ్, మున్సిపల్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ దాన కిషోర్, ఎస్సీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీధర్, ఎస్టి సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శరత్, ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, పంచాయతీరాజ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరు గ్రహాల పరేడ్

- భూమికి సమాంతర రేఖలో వరుసగా ఒకేసారి
- ఈనెల 25న కనువిందు చేయనున్న మహా అద్భుతం
- అరుదైన ఖగోళ దృశ్యాన్ని వీక్షించేందుకు ప్రపంచం ఆసక్తి




**మహా:** ఆకాశంలో మరికొద్దిరోజుల్లో మహా అద్భుతం ఆవిష్కృతం కానుంది. ఈ నెల 25న సౌర వ్యవస్థలో అరుదైన ప్లానెట్ పరేడ్ ఏర్పడనుంది. ఒకే వరుసులోకి ఆరు గ్రహాలు రానున్నాయి. ఈ అరుదైన ఖగోళ దృగ్విషయాన్ని వీక్షించేందుకు అద్భుతమైన అవకాశం. జీవితంలో ఒకసారి ఆకాశంలో ఆవిష్కృతమయ్యే ఈ అద్భుత ఖగోళ దృశ్యాన్ని ప్రతీ ఒక్కరూ చూడాలనుకుంటారు. అమెరికాలో ఆకాశాన్ని వీక్షించేవారికి ఈ అద్భుత ఘట్టం కనువిందు చేయనుంది. మొత్తం 6 గ్రహాలు భూమికి సమాంతర రేఖలో వరుసగా కనిపించనున్నాయి. ఒకే వరుసలో 6 గ్రహాలు కనిపించడాన్ని ప్లానెట్ పరేడ్ అంటున్నారు శాస్త్రవేత్తలు. సైంటిస్టుల ప్రకారం... ఇలాంటి ఘటనలు చాలా అరుదుగా జరుగుతాయి. ఆరు గ్రహాల్లో అంగారకుడు, శుక్రుడు, శని, బృహస్పతి, శని, నెప్ట్యూన్, యురేనస్ రాత్రిపూట ఆకాశంలో ఒకే వరుసలో ఆర్క్ మాదిరిగా కనిపించనున్నాయి. జనవరి అంతటా కనిపించే ఈ ఖగోళ దృశ్యం జనవరి 25న గరిష్ఠ స్థాయికి చేరుకుంటుంది. మెర్క్యురీ లైనప్‌లో చేరి మరింత అద్భుతంగా కనిపించనుంది.

**ప్లానెటరీ పరేడ్ అంటే ఏమిటి?**

భూమి దృక్కోణం నుంచి అనేక గ్రహాలు ఒకే రేఖపై వరుసలో కనిపించడాన్నే ప్లానెటరీ పరేడ్ అని పిలుస్తారు. అంతరిక్షంలో ఈ ఖగోళ దృగ్విషయం పరిశీలకులకు మరింత ఆకర్షణీయంగా కనిపించనుంది. నాసా ప్రకారం.. ఇలాంటి ఖగోళ సంఘటనలు, ముఖ్యంగా నాలుగు లేదా అంతకంటే ఎక్కువ గ్రహాలతో సంబంధం కలిగి ఉంటాయి. ప్రతి సంవత్సరం ఈ తరహా ఖగోళ అద్భుతాలు జరగవు. యురేనస్, నెప్ట్యూన్‌లను వీక్షించేందుకు టెలిస్కోప్ తప్పనిసరిగా ఉండాలి. ఈ ఆరు గ్రహాలన్నీ ఒకే వరుసలో కనిపిస్తుంటాయి. ఈ గ్రహాల అమరిక సూర్యుడికి ఒకవైపుగా ఆవిష్కృతం కానుంది. ఈ ఖగోళ అద్భుతం 2025లో రెండు సార్లు కనువిందు చేయనుంది. జనవరి 25వ తేదీ, ఫిబ్రవరి 2వ తేదీన ఈ గ్రహాలన్నీ ఒకేవరుసలో కనిపించనున్నాయి.

**ప్లానెట్ పరేడ్ వీక్షించేందుకు సమయం, పద్ధతులివే :**

ఈ గ్రహాల అమరికను సూర్యాస్తమయం తర్వాత సమయంలో వీక్షించవచ్చు. ఆకాశంలో గ్రహాలను గుర్తించేంత చీకటిగా ఉన్నప్పుడు మాత్రమే వీక్షించవచ్చు. సూర్యాస్తమయానికి కనీసం 30 నిమిషాల ముందు మీరు ఎంచుకున్న ప్రదేశానికి చేరుకోండి. వ్యూ లొకేషన్ : సిటీ లైట్లకు దూరంగా పశ్చిమ హోరిజోన్ వ్యూ కలిగిన బహిరంగ ప్రాంతంలో స్పష్టంగా వీక్షించవచ్చు.

**వీక్షించే పరికరాలు :** శుక్రుడు, అంగారకుడు, బృహస్పతి, శని గ్రహాలను కంటితో చూడగలిగినప్పటికీ, బైనాక్యులర్‌లు లేదా టెలిస్కోప్ ద్వారా స్పష్టంగా చూడవచ్చు. ముఖ్యంగా నెప్ట్యూన్, యురేనస్ చూడాలంటే కచ్చితంగా ఈ పరికరాలను ఉపయోగించాలి.

**వాతావరణ పరిస్థితుల ఆధారంగా :**

గ్రహాలు సరిగా కనిపించాలంటే స్పష్టంగా ఆకాశం కనిపించాలి. ఎంపిక చేసిన అమెరికా నగరాల్లో జనవరి 25, 2025న ఈ ఖగోళ అద్భుతం కనిపించనుంది. న్యూయార్క్, హ్యూస్టన్, చికాగో, ఫీనిక్స్ ప్రాంతాల్లో ఆయా వాతావరణ పరిస్థితులను బట్టి ఈ గ్రహాల అమరికను వీక్షించవచ్చు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు

**పారదర్శకంగా గ్రామసభల్లో ఇందిరమ్మ లబ్దిదారుల జాబితాలు**

**త్వరలో సర్వేయర్ల, గ్రామాధికారుల నియామకం.. రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**




**హైదరాబాద్, మహా :** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం నిరంతర ప్రక్రియ అని, అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇచ్చే బాధ్యత ఈ ప్రభుత్వానిదేనని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. మొదటి విడతలో ఇండ్ల స్థలం ఉన్నవారికి , రెండవ విడతలో ఇంటి స్థలంతో పాటు ఇందిరమ్మ ఇల్లును నిర్మించి ఇస్తామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు, గ్రామాలలో రెవెన్యూ వ్యవస్థ, సర్వేయర్ల నియామకంపై డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలోని తన కార్యాలయంలో ఈరోజు చీఫ్ సెక్రటరీ శ్రీమతి శాంతికుమారితో కలిసి సమీక్షించారు. ఈ సమావేశంలో రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్ , హౌసింగ్ సెక్రటరీ జ్యోతి బుద్ధ ప్రకాష్, హౌసింగ్ కార్పోరేషన్ ఎండీ వి.పి. గౌతమ్,జిహెచ్ ఎం సీ కమీషనర్ ఇలంబర్తి, సిఎంఆర్‌వో డైరెక్టర్ మకరంద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అవసరమైన ఇంజనీరింగ్ విభాగాన్ని సమకూర్చుకోవడం, ప్రతి రెవెన్యూ గ్రామానికి రెవెన్యూ అధికారి నియామకం, సర్వేయర్ల నియామకంపై సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లకు అర్హులైన లబ్దిదారులకు సంబంధించిన నివాస స్థలం ఉన్నవారి జాబితా, నివాస స్థలం లేని వారి జాబితా రెండు జాబితాలను గ్రామసభల్లో పెట్టాలని అధికారులకు సూచించారు. దశల వారీగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని చేపడుతున్నామని తెలిపారు. ప్రస్తుతం హౌసింగ్ కార్పొరేషన్‌లో 274 మంది ఇంజనీర్లు మాత్రమే ఉన్నారని రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం , పర్యవేక్షణకు మరో 400 మంది ఇంజనీర్లు అవసరమని ఈ సందర్భంగా అధికారులు మంత్రిగారి దృష్టికి తీసుకువచ్చారు. ఇతర ప్రభుత్వ విభాగాలలో ఇంజనీరింగ్ సిబ్బంది సేవలను ఏ విధంగా ఉపయోగించుకోవచ్చు వంటి అంశాలను పరిశీలించాలని ఈ సందర్భంగా మంత్రి సీఎస్ కు సూచించారు.

**గ్రేటర్ కు ప్రత్యేక ప్రణాళిక**

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో ఇండ్ల నిర్మాణానికి సంబంధించి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని అధికారులకు సూచించారు. విలేజీ రెవెన్యూ వ్యవస్థకు సంబంధించి ప్రతి రెవెన్యూ గ్రామానికి ఒక రెవెన్యూ అధికారిని నియమిస్తామని ఇందుకోసం విఆర్వో, విఆర్ఎ నుంచి అర్హులైన వారిని ఎంపిక చేసి ప్రత్యేకంగా పరీక్ష నిర్వహించాలని, ఈ పరీక్షకు సంబంధించిన విధివిధానాలను తక్షణమే రూపొందించి పరీక్ష నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ప్రస్తుతం 450 మంది సర్వేయర్లు ఉన్నారని అదనంగా మరో వెయ్యి మంది సర్వేయర్లు అవసరమున్న నేపథ్యంలో సర్వేయర్ల ఎంపికకు కావలసిన ప్రణాళిక తయారు చేయాలని ఎంపిక విధానం పారదర్శకంగా ఉండాలని అధికారులకు సూచించారు.

EDITORIAL ఎడిటోరియల్

# అటో.. ఇటో.. ఎటో! దానం దారెటో?



**సీఎం రేవంత్‌తో పాటు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టేలా దానం మాట్లాడుతుండడం వెనుక బిఆర్ఎస్ నాయకుల ప్రేరణ ఉన్నట్టు అనుమానాలు కలుగుతున్నవి.'ఫార్ములా - ఈ' కార్ రేస్ వ్యవహారంలో అవినీతి జరిగిందని, దాన్ని నిరూపించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తున్న సమయంలో అధికారపార్టీలో ఉన్న దానం నాగేందర్ కేసీఆర్, కేటీఆర్ లకు అనుకూలంగా మాట్లాడుతుండడం ముఖ్యమంత్రి రేవంత్ కు తలనొప్పిగా మారిందని కాంగ్రెస్ వర్గాలు అనుకుంటున్నవి.**



- ఎస్.కే.జకీర్, సీనియర్ జర్నలిస్ట్

పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యే దానం నాగేందర్ అయినా,మరొక నాయకుడు అయినా ఒత్తిడి రాజకీయం నడిపి,బ్లాక్ మెయిల్ చేసే వ్యవహారాలకు పూనుకుంటే రేవంత్ రెడ్డి లొంగిపోయే రకం కాదు.అదే సమయంలో అవతలి వ్యక్తి అలకను కూడా సీఎం స్కాన్ చేసి నిర్ణయాలు తీసుకుంటారు. సీఎం రేవంత్‌తో పాటు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టేలా దానం మాట్లాడుతుండడం వెనుక బిఆర్ఎస్ నాయకుల ప్రేరణ ఉన్నట్టు అనుమానాలు కలుగుతున్నవి.'ఫార్ములా ఈ' కార్ రేస్ వ్యవహారంలో అవినీతి జరిగిందని,దాన్ని నిరూపించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తున్న సమయంలో అధికారపార్టీలో ఉన్న దానం నాగేందర్ కేసీఆర్,కేటీఆర్ లకు అనుకూలంగా మాట్లాడుతుండడం ముఖ్యమంత్రి రేవంత్ కు తలనొప్పిగా మారిందని కాంగ్రెస్ వర్గాలు అనుకుంటున్నవి. రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయాలను విమర్శించేలా, సర్కార్‌ను ఇరకాటంలో పడవేసేలా దానం కామెంట్స్ చేయడం కొత్తదేమీ కాదు. చెరువుల పరిరక్షణ కోసం తీసుకొచ్చిన హైడ్రాకు వ్యతిరేకంగా ఆయన విమర్శలు చేసి ప్రభుత్వాన్ని, పార్టీని ఇరుకునపడేలా చేశారు.హైడ్రా కమిషనర్ రంగనాథ్‌పై గతంలో తీవ్రస్థాయిలో నాగేందర్ ఫైర్ అయ్యారు. అల్లుఅర్జున్ అరెస్ట్ వ్యవహారంలోనూ దానం నాగేందర్ ప్రభుత్వ వైఖరిని తప్పుబట్టారు.అల్లుఅర్జున్ అరెస్ట్ సరి కాదని,పార్టీకి నష్టమని ఆయన వ్యాఖ్యానించారు.

తన వ్యక్తిగత సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరగా,సీఎం రేవంత్ రెడ్డి సహా మంత్రులెవరు పెద్దగా పట్టించుకోవడం లేదని ఒక ప్రచారం ఉన్నది. 'రివర్స్ గేర్' వేస్తేనే తనను పిలిచి బుజ్జగించి,అడిగిన పనులన్నీ చేసిపెడతారని దానం నాగేందర్ భావిస్తుంటే అంతకన్నా అమాయకత్వం మరొకటి లేదు.కేసీఆర్ కన్నా రేవంత్ రెడ్డి రెండాకులు ఎక్కువే చదివారని,ఆ వ్యూహాలతోనే పర్వతం లాంటి కేసీఆర్ ను పడగొట్టారని దానంకు ఎవరూ చెప్పడం లేదేమో!!దానం తిరిగి 'కారు' ఎక్కేందుకు రంగం సిద్ధం చేసుకున్నారన్న ప్రచారం సోషల్ మీడియాలో ఉధృతంగా జరుగుతోంది. దానం లాంటి నాయకులను మళ్ళీ తీసుకోవద్దని,అలాంటి నేతలను ప్రోత్సహించడం పార్టీకి నష్టమని కేసీఆర్ భావిస్తున్నట్టు ఎర్రవెల్లి వర్గాలు చెబుతున్నవి. ఇటు కాంగ్రెస్ లో ఇమడలేక,అటు బిఆర్ఎస్ తలుపులు తెరవకపోతే పరిస్థితి ఏమిటన్న ఆందోళన ఎమ్మెల్యే దానం నాగేందర్ లో వ్యక్తమవుతున్నట్టు తెలియవచ్చింది.ఆయన రెంటికి చెడ్డ రేవడి కావడం ఖాయమని కాంగ్రెస్,బిఆర్ఎస్ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

రేవంత్ సారధ్యంలోని కాంగ్రెస్ పార్టీ,ప్రభుత్వం గతంలో వలె ఉన్నట్టు దానం నాగేందర్ కానీ,మరెవరైనా కానీ భావిస్తే అవగాహన రాహిత్యమే.గతంలో రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ గా వచ్చిన వారిని కొందరు నాయకులు 'ప్రసన్నం' చేసుకోవడం,తమ పనులు చక్కబెట్టుకోవడం వంటి ఘటనలు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో కనిపించేవి.ఇప్పుడంత సీన్ లేదు. పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరస్పర సహకారంతో,సమన్వయంతో పనిచేసుకుంటూ వెడుతున్నారు.వాళ్ళిద్దరిదీ ఒకే మాట.ఇలాంటి సన్నివేశంలో దానం నాగేందర్ వంటి ఎమ్మెల్యేలు,నాయకులు ఎలాంటి అసమ్మతి కార్యకలాపాలు నడిపినా ప్రయోజనం లేదు.దానం నాగేందర్ తొందరపడి చేస్తున్న వ్యాఖ్యల వల్ల రాజకీయంగా ఆయనకే నష్టమని పరిశీలకులంటున్నారు. ఆయన మరికొంతకాలం సహనంతో ఉంటే కాంగ్రెస్ పార్టీ ద్వారా గుర్తింపు,కేబినెట్ హోదా కలిగిన పదవి వరించేదని కూడా వారంటున్నారు.కేటీఆర్ ట్రాప్ లో పడి దానం ముఖ్యమంత్రి రేవంత్ ను ఇరకాటంలో పెడుతున్నారని,ఆయన సీఎం 'రాడార్' లోకి వచ్చేశారన్న చర్చ జరుగుతోంది.అయితే మున్నూరు కాపు సామాజికవర్గానికి చెందిన దానం అన్ని విధాలుగా 'పొటెన్షియల్ ' కనుక,రాబోయే జీహెచ్ ఎంసి ఎన్నికల్లో ఆయన ప్రభావం కాంగ్రెస్ పార్టీకి మేలు చేకూర్చవచ్చునని ఒక అభిప్రాయం పార్టీ శ్రేణుల్లో ఉంది. ముఖ్యమంత్రి రేవంత్ కూడా దానం పట్ల సానుకూలతతో ఉన్నట్టు తెలుస్తోంది.

''నీ అమ్మ,తోలు తీస్తా,బయట తిరగనియ్య! ఏమనుకుంటున్నార్రా''! అంటూ ఖైరతాబాద్ శాసనసభ్యుడు దానం నాగేందర్ గత ఆగస్టులో అసెంబ్లీలో బిఆర్ఎస్ ఎమ్మెల్యేలపై విరుచుకుపడ్డారు.ఫైర్ అయ్యారు.తీవ్రమైన వ్యాఖ్యలతో దాడి చేశారు.గత ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గుర్తుపై గెలిచి తర్వాత కాంగ్రెస్ పార్టీలో చేరారు. దానంకు అసలు మైక్ ఇవ్వొద్దంటూ స్పీకర్‌ను బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు డిమాండ్ చేశారు. శాసనసభ నుంచి బయటకొచ్చి తమ నిరసన వ్యక్తం చేశారు.దానం అడ్డగోలుగా మాట్లాడటాన్ని నిరసిస్తూ గన్‌పార్క్ వద్ద నిరసనకు దిగారు. . ''దానం నాగేందర్ సభలో మాట్లాడితే తప్పేమిటి?.ఒక సభ్యుడికి మైక్ ఇవ్వొద్దనే అధికారం బీఆర్ఎస్ సభ్యులకు ఎక్కడిది? బీఆర్ఎస్ తీరును ఓపికతో చూస్తున్నాము. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి,సంపత్‌ను ఈ సభలో ఏం చేశారో చూడలేదా? ఓ అరడజను మంది ఎమ్మెల్యేల సభ్యత్వం రద్దు చేస్తే అప్పుడు బుద్ధి వస్తుంది.లాంగ్వేజ్ వేరు నాలెడ్జ్ వేరు.కేటీఆర్ ఈ విషయాన్ని తెలుసుకోవాలి.అవతలి వారిని అవహేళన చేయకూడదనే అవగాహన కేటీఆర్‌కు ఉండాలి'' అని సభానాయకుడయిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆ రోజు దానం నాగేందర్ ను పూర్తిగా వెనకేసుకొచ్చారు.

పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వెయ్యాలంటూ బిఆర్ఎస్ హైకోర్టును ఆశ్రయించింది.దీనిపై కోర్టు కూడా స్పష్టమైన డైరెక్షన్స్ ఇచ్చింది.దీనిపై స్పీకర్ స్పందించాలంటూ తీర్పునిచ్చింది.ఈ క్రమంలో పార్టీ మారాలని భావించిన కొందరు బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు వెనకడుగు వేశారు.దీంతో చేరికలకు తాత్కాలిక బ్రేక్ పడింది. ''హైకోర్టులో నడుస్తున్న కేసుని బూచిగా చూపించి పార్టీ మారకుండా బిఆర్ఎస్ మైండ్ గేమ్ ఆడుతోంది.కాంగ్రెస్ లో చేరడం కొంత లేట్ అవుతుందేమో గానీ,బిఆర్ఎస్ కు ఎమ్మెల్యేలు గుడ్ బై చెప్పడం మాత్రం పక్కా''.దానం నాగేందర్ అదే ఆగస్టులో అన్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఉండే బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు కూడా కాంగ్రెస్ కు టచ్ లో ఉన్నారనే ప్రచారం అప్పట్లో ఊపందుకుంది.పార్టీ మారే ఎమ్మెల్యేలు ఇంకా ఎంత మంది ఉన్నారనే ప్రశ్న కేసీఆర్ కు చెమటలు పట్టించాయని వార్తలొచ్చాయి.బిఆర్ఎస్ అధినేత యుద్ధప్రాతిపదికన తమ పార్టీ ఎమ్మెల్యేలందరినీ వేర్వేరుగా పిలిచి,వారి 'కష్ట సుఖాలు' తెలుసుకొని మళ్ళీ తామే అధికారంలోకి రాబోతున్నందున పార్టీ మారే ఆలోచనలు విరమించుకోవాలని నచ్చజెప్పినట్టు వార్తలు వచ్చాయి.ఏమి జరిగిందో ఏమో కానీ కాంగ్రెస్ పార్టీలో చేరాలనుకున్న ఎమ్మెల్యేలు 'మనసు మార్చుకున్నారు'.మనసు మారేలా 'హిప్నటైజ్' చేయడంలో కేసీఆర్ నిష్ణాతుడని ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరం లేదు.

నాలుగైదు నెలలు తిరక్క ముందే దానం నాగేందర్ కాంగ్రెస్ పార్టీకి కొరకరాని కొయ్యగా మారడం విస్తుగొలిపే అంశం.ఆయన ఇప్పుడు కేసీఆర్,కేటీఆర్ లను ఆకాశానికి ఎత్తేస్తున్నారు.''వైఎస్ రాజశేఖర్ రెడ్డి గొప్ప నాయకుడు.కేసీఆర్ కూడా నా దృష్టిలో గొప్పనాయకుడే.కానీ.పైకి ఆగ్రహంగా కనిపించినా కేసీఆర్ సున్నిత మనస్కుడు.నిజంగా చెప్పాలంటే కేసీఆర్ భోళా శంకరునిలాంటి వ్యక్తి.ఆయనను ఎవరినీ కలవనివ్వకుండా చేసి కొందరు వ్యక్తులు ఆయనకు చెడ్డ పేరు తీసుకొచ్చారు''. అని దానం అంటున్నారు. మొన్నటివరకు బిఆర్ఎస్ పై నిప్పులు కురిపించిన నాగేందర్ కేసీఆర్,కేటీఆర్ లపై ప్రశంసలు కురిపించటంపై సోషల్ మీడియాలో రకరకాల కామెంట్లు వస్తున్నాయి.దానం వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.ఆయన 'యూటర్న్'తీసుకోవడం వెనుక మ్యాజిక్ ఏమిటో ఎవరికీ అంతుచిక్కడం లేదు.కేటీఆర్ ఫార్ములా ఈ కార్ రేసు కోసం కష్టపడి తీసుకొచ్చారని,ఫార్ములా ఈ కారు రేసు వల్ల హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పెరిగిందనీ ఆయన కామెంట్లు చేయడం ముమ్మాటికీ కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణను ,పార్టీ నియమావళిని ఉల్లంఘించడం కిందకే వస్తుందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.''అసెంబ్లీలో నేను వాడిన అసభ్యకరమైన పదజాలం ఆవేశంలో చేసినవి.దానిపై వ్యక్తిగతంగా కూడా విచారం వ్యక్తం చేశా.కేటీఆర్ ను కలిసి క్షమాపణలు చెప్పాను.నేను ఫైటర్‌ని.ఉపఎన్నికకు భయపడను'' అని దానం నాగేందర్ తాజాగా చెప్పారు.ఆయన చెప్పిందే నిజమైతే కేటీఆర్,హరీశ్ వంటి బిఆర్ఎస్ నాయకులతో టచ్ లోనే ఉన్నట్టు అర్థమవుతోంది.కాంగ్రెస్ పార్టీలో చేరినా మనసంతా కేసీఆర్ వైపే ఉన్నట్టు అనుమానాలు కలుగుతున్నవి.

దానం నాగేందర్ ప్రభుత్వాన్ని ఇరుకునపెట్టేలా ఎందుకు మాట్లాడుతున్నట్లు?కేసీఆర్‌ను పొగడటం ,ఫార్ములా ఈ రేస్ విషయంలో కేటీఆర్‌కు అనుకూలంగా మాట్లాడటం చర్చకు దారితీస్తుంది.ఆయన ఏ పార్టీలో ఉన్నా,ఏ పదవిలో ఉన్నా,ఎప్పుడు ఏదో వివాదాస్పద వ్యాఖ్యలతో వార్తల్లో ఉంటుంటారు.డైలాగులు పేల్చుతూ,ధమ్కీలు ఇస్తూ తన హవా నడిపిస్తుంటారు.మొన్నటి ఎన్నికల తర్వాత కాంగ్రెస్ గూటికి చేరిన తన పరిస్థితి కుడితిలో పడ్డ ఎలుకలా తయారైందని దానం నాగేందర్ బాధపడుతున్నట్టు కొన్ని వర్గాల్లో ప్రచారం ఉన్నది. మంత్రి పదవి వస్తుందన్న ఆశతో కాంగ్రెస్ పార్టీలో చేరినందున ఆ ఆశ తీరకపోవడంతో తీవ్ర ఆవేదనకు గురవుతున్నట్టు తెలియవచ్చింది. పైగా తాను ఏదైనా పని చేయాలని అడిగితే ప్రభుత్వ పెద్దలు పట్టించుకోవడం లేదని దానం అసంతృప్తికి లోనైయినట్టు ఆయన అనుచరులు చెబుతున్నారు. వైఎస్ హయాంలో గ్రేటర్ హైదరాబాద్‌లో రాజకీయంగా దానం నాగేందర్ ఒక వెలుగు వెలిగారు. 2014లో ఓటమి పాలయిన దానం,2018లో ఖైరతాబాద్ ఎమ్మెల్యేగా గెలిచి బీఆర్ఎస్ గూటికి చేరారు. కేసీఆర్ క్యాబినెట్‌లో బెర్త్ ఆశించినా దక్కలేదు. తర్వాత కాంగ్రెస్ గూటికి చేరినా ఆయనను పట్టించుకునే నాధుడే లేకుండా పోయారని నాగేందర్ మద్దతుదారులు చెబుతున్నారు.అధికారం ఎక్కడుంటే దానం నాగేందర్ అక్కడుంటాడన్నది జనంలో ఒక టాక్.అందుకు అనుగుణంగానే అసెంబ్లీ ఎన్నికల తర్వాత ఆయన కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లారు.కాంగ్రెస్ బీఫామ్ మీద ఎంపీగా పోటీ చేయడంతో ఆయనపై అనర్హత వేటు పడటం ఖాయమన్న చర్చ జరుగుతోంది.ఒక వేళ ఖైరతాబాద్ కు ఉపఎన్నిక వస్తే దానంకు టికెట్ ఇవ్వకూడదని కాంగ్రెస్ పార్టీ నిర్ణయించినట్టు ప్రచారం సాగుతోంది.


> **అధికారం ఎక్కడుంటే దానం నాగేందర్ అక్కడుంటాడన్నది జనంలో ఒక టాక్.అందుకు అనుగుణంగానే అసెంబ్లీ ఎన్నికల తర్వాత ఆయన కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లారు.కాంగ్రెస్ బీఫామ్ మీద ఎంపీగా పోటీ చేయడంతో ఆయనపై అనర్హత వేటు పడటం ఖాయమన్న చర్చ జరుగుతోంది.ఒక వేళ ఖైరతాబాద్ కు ఉపఎన్నిక వస్తే దానంకు టికెట్ ఇవ్వకూడదని కాంగ్రెస్ పార్టీ నిర్ణయించినట్టు ప్రచారం సాగుతోంది.**

> **దానం నాగేందర్ ప్రభుత్వాన్ని ఇరుకునపెట్టేలా ఎందుకు మాట్లాడుతున్నట్లు?కేసీఆర్‌ను పొగడటం,ఫార్ములా ఈ రేస్ విషయంలో కేటీఆర్‌కు అనుకూలంగా మాట్లాడటం చర్చకు దారితీస్తుంది.ఆయన ఏ పార్టీలో ఉన్నా,ఏ పదవిలో ఉన్నా,ఎప్పుడు ఏదో వివాదాస్పద వ్యాఖ్యలతో వార్తల్లో ఉంటుంటారు.డైలాగులు పేల్చుతూ,ధమ్కీలు ఇస్తూ తన హవా నడిపిస్తుంటారు.మొన్నటి ఎన్నికల తర్వాత కాంగ్రెస్ గూటికి చేరిన తన పరిస్థితి కుడితిలో పడ్డ ఎలుకలా తయారైందని దానం నాగేందర్ బాధపడుతున్నట్టు కొన్ని వర్గాల్లో ప్రచారం ఉన్నది.**

> **తన వ్యక్తిగత సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరగా,సీఎం రేవంత్ రెడ్డి సహా మంత్రులెవరు పెద్దగా పట్టించుకోవడం లేదని ఒక ప్రచారం ఉన్నది. 'రివర్స్ గేర్' వేస్తేనే తనను పిలిచి బుజ్జగించి,అడిగిన పనులన్నీ చేసిపెడతారని దానం నాగేందర్ భావిస్తుంటే అంతకన్నా అమాయకత్వం మరొకటి లేదు. కేసీఆర్ కన్నా రేవంత్ రెడ్డి రెండాకులు ఎక్కువే చదివారని,ఆ వ్యూహాలతోనే పర్వతం లాంటి కేసీఆర్ ను పడగొట్టారని దానంకు ఎవరూ చెప్పడం లేదేమో!!**

> **ఇటు కాంగ్రెస్ లో ఇమడలేక,అటు బిఆర్ఎస్ తలుపులు తెరవకపోతే పరిస్థితి ఏమిటన్న ఆందోళన ఎమ్మెల్యే దానం నాగేందర్ లో వ్యక్తమవుతున్నట్టు తెలియవచ్చింది. ఆయన రెంటికి చెడ్డ రేవడి కావడం ఖాయమని కాంగ్రెస్,బిఆర్ఎస్ వర్గాల్లో చర్చ జరుగుతోంది.**

# స్ఫూర్తినిచ్చే బడ్జెట్ మనకు అవసరం



ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తన ఏడవ బడ్జెట్‌ను సమర్పించేందుకు సిద్ధమవుతున్న వేళ దేశం మొత్తం ఆశగా ఎదురుచూస్తోంది. ప్రతి వర్గం పరిశ్రమ ప్రముఖుల నుండి చిన్నరైతుల వరకు, కార్పొరేషన్ల నుండి రోజువారీ పౌరుల వరకుబడ్జెట్ వారి భవిష్యత్తును ఎలా ప్రభావితం చేస్తుందో అని ఎదురుచూస్తున్నారు. ఇప్పటివరకు, ఆర్థిక మంత్రి నుండి వరుస బడ్జెట్‌లు ఆర్థిక వ్యవస్థకు ప్రయోజనకరమైనవిగా, వివేకవంతమైనవిగా నిరూపించబడ్డాయి, ద్రవ్య లోటును నియంత్రణలో ఉంచడం మరియు ఆర్థిక వ్యవస్థను వేగవంతమైన వృద్ధి వైపు నడిపించడంలో నిర్మలా సీతారామన్ విజయవంతమయ్యారు. భారత ప్రభుత్వం క్రమశిక్షణతో కూడిన ఆర్థిక వైఖరికి మరియు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వినూత్న ద్రవ్య విధానాలకు ధన్యవాదాలు, మన దేశం కొవిడ్19 మహమ్మారి నుండి భౌగోళిక రాజకీయ తిరుగుబాట్ల వరకు ప్రపంచ సవాళ్లను ఎదుర్కొంది. 2047 నాటికి అగ్రశ్రేణి ప్రపంచ ఆర్థిక వ్యవస్థగా ఎదగాలనే లక్ష్యాన్ని సూచిస్తున్నప్పటికీ, ధనికులు మరియు పేదల మధ్య పెరుగుతున్న అంతరాన్ని కూడా మనం గుర్తించాలి. ఎదుగుదల సమాజంలోని అన్ని వర్గాలను ఉద్ధరించేలా చూసుకోవడం మన సమిష్టి బాధ్యత. ఈ నేపథ్యంలో, రాబోయే బడ్జెట్ నిజమైన 'డ్రీమ్ బడ్జెట్ ' అవుతుందని, ప్రతి ఒక్కరి పురోగతిని వేగవంతం చేస్తుందనే అపారమైన ఆశావాదం ఉంది. వికసిత్ భారత్ గురించి మన దృక్పథాన్ని సాకారం చేయడంలో అర్థవంతమైన మార్పును కలిగించే కొన్ని ఆలోచనలు ఇక్కడ ఉన్నాయి . ఉత్పత్తి ఖర్చులను నియంత్రించడం, ఖర్చులను తక్కువగా ఉంచడం స్థానిక మరియు విదేశీ పెట్టుబడులను ప్రోత్సహించడం తక్షణ అవసరం. స్థిరమైన లేదా మితమైన ద్రవ్యోల్బణం పెరిగిన ఆదాయాలు ప్రజలకు నిజంగా ప్రయోజనం చేకూర్చేలా చేస్తుంది. ప్రభుత్వం తప్పనిసరిగా మౌలిక సదుపాయాలు మరియు ప్రజా సేవల కోసం నిధులను సమీకరించాలి, సాధారణ పౌరులపై అనవసరంగా భారం పడకుండా చేయాలి. అభివృద్ధి చెందిన భారతదేశం గురించి మన కలను నెరవేర్చుకోవాలంటే ఈ సమతుల్యతను సాధించడం సవాల్ తో కూడుకున్నది. సాంకేతికత, కృత్రిమ మేధస్సు వినియోగించి పన్ను ఎగవేతను అరికట్టండి. పన్ను సమ్మతి యొక్క ప్రాముఖ్యతపై పౌరులు, వ్యాపారాలు మరియు ఇతర వాటాదారులకు అవగాహన కల్పించడం, పన్ను చెల్లింపుదారులను ప్రోత్సహించడం మరియు సమాచారం మరియు ఔత్సాహిక ప్రజల సహకారాన్ని పొందడం ద్వారా పన్ను స్థావరాన్ని విస్తృతం చేయడంలో కీలకం. విధాన నిర్ణేతలు, నిపుణులు, విద్యావేత్తలు మరియు పరిశ్రమల నాయకులు సహకరించే భాగస్వామ్య విధానంవ్యావహారిక మరియు సమగ్ర విధానాలను రూపొందించడంలో సహాయపడుతుంది. ద్రవ్యోల్బణం, ముఖ్యంగా నిత్యావసర వస్తువులలో, అధిక స్థాయిలో ఉన్నప్పుడు, అది తక్కువ ప్రాధాన్యత కలిగిన వారిని తీవ్రంగా బాధపెడుతుంది. ఆదాయాలు ,ద్రవ్యోల్బణాన్ని సమలేఖనం చేయడం అనేది పెరుగుతున్న జీవన వ్యయానికి అనుగుణంగా వేతన వృద్ధిని నిర్ధారించడానికి కీలకమైనది. దేశం యొక్క జిడిపి వృద్ధి కొంచెం తక్కువగా ఉన్నప్పటికీ, ఆకట్టుకునేలా ఉన్నప్పటికీ, అది అందరికీ ప్రత్యక్ష ప్రయోజనాలకు అనువదించాలి. సంపద సృష్టిని ప్రోత్సహించడం , దాని పునఃపంపిణీకి అన్ని రకాల శ్రద్ధ మరియు నిరంతర పర్యవేక్షణ అవసరం. జాతీయ సంపద సృష్టి సమాన పంపిణీకి హామీ ఇవ్వడంతో చేతులు కలపాలి. సరళమైన, మరింత పారదర్శకమైన పన్ను విధానం అందరికీ ప్రయోజనం చేకూరుస్తుంది: గవర్నెన్స్ మరియు జవాబుదారీతనాన్ని బలోపేతం చేయడం

**(డాక్టర్ టివి గోపాలకృష్ణన్ , రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా- ఆర్‌బిఐ రిటైర్డ్ చీఫ్ జనరల్ మేనేజర్)**

## స్ఫూర్తినిచ్చే బడ్జెట్ మనకు అవసరం

**బలమైన మరియు సమానమైన ఆర్థిక వ్యవస్థను నిర్మించడానికి, దేశ నిర్మాణంలో పాల్గొనడానికి ప్రతి సామాజిక-ఆర్థిక స్థాయిలో పౌరులందరికీ స్ఫూర్తినిచ్చే బడ్జెట్ మనకు అవసరం. సాంకేతిక ఆవిష్కరణలు, సరళీకృత పన్ను నిర్మాణాలు, నైతిక పాలన మరియు ప్రతి భారతీయుడిని ఉద్ధరించాలనే నిజమైన నిబద్ధతతో కలిసి, ఆర్థిక వ్యవస్థ పనితీరును, సమానంగా అభివృద్ధి చెందుతుందని మరియు సమాజంలోని అన్ని విభాగాలు అధ్వాన్నమైన ధనవంతులను తగ్గించడం మరియు పేదలలోని పేదలను ఉద్ధరించడం ద్వారా ప్రయోజనం పొందేలా చూసుకోవచ్చు. . బడ్జెట్ అందరికీ ప్రయోజనాలు మరియు సంక్షేమ చర్యలను తీసుకురావాలి.**

### రచనలకు ఆహ్వానం

ప్రతీరోజు ప్రచురితమయ్యే ఎడిట్ పేజీకి దేశ, రాష్ట్ర రాజకీయాలు, అంతర్జాతీయ పరిణామాలు, ప్రభుత్వాల తీరుతెన్నులు, వివిధ రంగాలపై విశ్లేషణలు, వ్యాసాలు, తాజా అంశాలపై అభిప్రాయాలు పంపండి.

మీ రచనలు పంపాల్సిన చిరునామా:
editor@mahaadaily.com | whatsapp-
7436939999







# మహా కుంభమేళా

| మహా కుంభమేళా | రోజు- 5 |
|---|---|
| హాజరైన భక్తులు | కోటిమంది |
| ఇప్పటివరకు హాజరైన భక్తులు | 7 కోట్ల మంది |

ప్రపంచంలోనే అతిపెద్ద మతపరమైన సమావేశమైన మహా కుంభమేళా 2025, ఉత్తర ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో ప్రారంభమైంది, భారతదేశం తో పాటు విదేశాల నుండి లక్షల మంది యాత్రికులను ఆకర్షిస్తోంది. ప్రతి 12 సంవత్సరాలకు ఒకసారి జరిగే ఈ మహా ఉత్సవం ముఖ్యమైన ఆధ్యాత్మిక మైలురాయిని సూచిస్తుంది, ఇది గంగా, యమునా మరియు పౌరాణిక సరస్వతి నదుల పవిత్ర సంగమానికి భక్తులను ఆకర్షిస్తుంది.

- ప్రయాగ్‌రాజ్ మహాకుంభం 5వ రోజు కూడా, సంగం ఒడ్డున భక్తుల రద్దీ పెరిగింది. ఇప్పటి వరకు ఏడు కోట్ల మందికి పైగా భక్తులు స్నానాలు చేశారు. స్నాన మౌని అమావాస్య నాడు 10 కోట్ల మందికి పైగా భక్తులు ప్రయాగ్‌రాజ్‌కు చేరుకుంటారు. జనవరి 14న మకర సంక్రాంతి సందర్భంగా 3.5 కోట్ల మందికి పైగా ప్రజలు స్నానాలు చేశారు. పది దేశాలకు చెందిన బృందాలు కూడా స్నానం చేసేందుకు సంగం చేరుకున్నాయి. విదేశీ బృందం కూడా అఖారాలలో సాధువుల దర్శనం పొందింది.
- కాశీలో జరిగే మహా కుంభానికి హాజరయ్యే భక్తులకు అత్యున్నత సౌకర్యాలు కల్పించాలని యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ అధికారులను ఆదేశించారు.
- మహాకుంభ్‌లో సంస్కృతి కా సంగమ్' శంకర్ మహదేవన్ ప్రారంభోత్సవం తర్వాత కైలాష్ ఖేర్, కవితా కృష్ణమూర్తి నుండి ప్రదర్శనలు ఉంటాయి.
- జనవరి 13న ప్రారంభమైన మహాకుంభం ఫిబ్రవరి 26 వరకు కొనసాగనుంది. రాబోయే కీలక స్నాన తేదీలు జనవరి 29 (మౌని అమావాస్య రెండవ షాహి స్నాన్), ఫిబ్రవరి 3 (బసంత్ పంచమి మూడవ షాహి స్నాన్), ఫిబ్రవరి 12 (మాఘీ పూర్ణిమ). ), మరియు ఫిబ్రవరి 26 (మహా శివరాత్రి).
- ఉపముఖ్యమంత్రి కేశవ్ ప్రసాద్ మౌర్య ప్రారంభించిన 'సంస్కృతి కా సంగం' కార్యక్రమంలో భాగంగా మహా కుంభ్ సందర్భంగా శంకర్ మహదేవన్ గంగ పండల్ వద్ద భక్తిగీతాలను ఆలపించారు.

## మేళాలో బ్లింకిట్..

మహాకుంభమేళాకు హాజరయ్యేందుకు ప్రయాగ్‌రాజ్‌లో ఉన్న భక్తులకు అవసరమైన అవసరాలను అందించడానికి క్విక్‌కామర్స్ ప్లాట్‌ఫారమ్ బ్లింకిట్ తాత్కాలిక దుకాణాన్ని ఏర్పాటు చేసింది. మేళాలోని కొన్ని ప్రాంతాలలో అవసరమైన వస్తువులను డెలివరీ చేయడానికి బ్లింకిట్ 100 చదరపు అడుగుల దుకాణాన్ని ఏర్పాటు చేసింది.








# రూ.200 నోట్ల బ్యాన్?

## ఆర్బీఐ కీలక ప్రకటన

**హైదరాబాద్,మహా:** రూ. 2000 నోటును క్యాన్సిల్ చేసినట్లుగానే 200 రూపాయల నోటును కూడా వెనక్కు తీసుకునేందుకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చర్యలు తీసుకోబోతుందా? సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఇలాంటి వార్తల గురించి ఆర్బీఐ ప్రజలకు క్లారిటీ ఇచ్చింది. పెద్ద నోట్ల వల్లే దేశంలో అవినీతి పెరుగుతుందని ఆర్బీఐ భావిస్తోంది. చరిత్రలో జరిగిన ఘటనలు చూస్తుంటే ఇదే నిజమే అనిపిస్తుంది. ఒక్కప్పుడు రూ. 10 వేల నోటు కూడా ఉండేదట. కాలక్రమేణ అవినీతి పెరిగిపోవడంతో దాన్ని రద్దు చేసిందట. అయితే ఈ మధ్య కాలంలో కేంద్ర ప్రభుత్వం, ఆర్బీఐలు అవినీతి పెరుగుతుందని భావించి దశల వారీగా పెద్ద నోట్లను రద్దు చేసేందుకు ప్రయత్నించాయి. ఇందులో భాగంగానే 2,000, 1,000, 500 నోట్ల రద్దు జరిగింది. 2016 నవంబర్ లో రూ. 500, రూ. 1000 నోట్లను కేంద్ర ప్రభుత్వం రద్దు చేసింది. వాటి స్థానంలో 2000వేల నోటును తీసుకు వచ్చింది. అయితే రూ. 2వేల నోట్లను వెనక్కు తీసుకుంటున్నట్లు ఆర్బీఐ 2023 మే 19వ తేదీన మొదటిసారిగా ప్రకటించింది. బ్యాంకులు, పోస్టాఫీసుల్లో వీటిని మార్చుకోవచ్చని ఆర్బీఐ సూచించింది. ఆర్బీఐ ప్రకటనతో జనం తమ దగ్గరున్న రూ. 2వేల నోటును మార్పిడి చేసుకున్నారు. ఇప్పటి వరకు రూ. 2వేల నోట్లు దాదాపు 99శాతం వెనక్కి వచ్చాయి. ఈవిధంగా పెద్ద నోట్ల ఉపసంహరణకు ప్రధాన కారణం నకిలీ కరెన్సీ. ప్రస్తుతం మార్కెట్లో పెద్ద నోట్లుగా ఉన్న 500 నోట్లకు నకిలీలు హల్ చల్ చేస్తున్నాయి. అందుకే ఆర్బీఐ ప్రజలను అప్రమత్తం చేయడానికి ఫేక్ కరెన్సీని గుర్తించే సూచనలు చేస్తోంది. ఇప్పటికే 2,000 నోట్లు, 500 నోట్ల గురించి సూచనలు చేసిన ఆర్బీఐ ఈమధ్యే 200 రూపాయల నోట్ల గురించి సూచనలు చేసింది. ఎందుకంటే 200 రూపాయల నోట్లకు కూడా నకిలీ నోట్లు మార్కెట్లోకి వచ్చేశాయని వార్తలు వైరల్ అవుతున్నాయి. వీటిని నిజం చేస్తూ తెలంగాణ రాష్ట్రంలో 200 రూపాయల నోట్లకు కలర్ జిరాక్సులు తీయించి చలామణి చేస్తున్న ముఠాను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. 2000నోటు ఉపసంహరణ తర్వాత నకిలీ 200, 500 నోట్లు పెరిగాయని ఆర్బీఐ ప్రకటించింది. జాగ్రత్తగా ఉండాలని ప్రజలను హెచ్చరించింది. ఫేక్ కరెన్సీ ఎలా గుర్తించాలో తెలియజేస్తూ పలు ప్రకటనలు కూడా జారీ చేసింది. ఈమధ్యే నకిలీ 200 నోట్లు కూడా మార్కెట్లోకి రావడంతో వీటిని రద్దు చేసేందుకు ఆర్బీఐ చర్యలు తీసుకుంటున్న సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో అసలు 200 నోటుకు ఉండే లక్షణాలను ఆర్బీఐ తెలియజేసింది. 200నోటుపై గాంధీ బొమ్మ, ఆర్బీఐ భారత్, ఇండియా, 200, అశోక స్తంభం గుర్తులు తప్పకుండా ఉండాలని వీటిలో ఏది లేకున్నా అది ఫేక్ కరెన్సీ అని తెలిపింది. ఈ నేపథ్యంలో 200 నోట్లు వెనక్కు తీసుకునే ఆలోచన ఏమీ లేదని కూడా తెలిపింది.

## క్రీడాకారులకు పోలీస్ క్రీడాకారుల ప్రదర్శన స్ఫూర్తి కావాలి

### వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా




**హనుమకొండ,మహా:** పోలీసులు విధి నిర్వహణలో ఎన్ని ఒత్తిళ్ళు వున్నప్పటికీ క్రీడల్లో రాణిస్తున్న పోలీసులు, ఇతర క్రీడాకారులకు పోలీస్ క్రీడాకారుల ప్రదర్శన స్ఫూర్తిగా నిలవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ మూడవ స్పోర్ట్ అండ్ గేమ్స్ మీట్ 2025ను వరంగల్ పోలీస్ కమిషనర్ శుక్రవారం ప్రారంభించారు. నేటి నుండి మూడు రోజుల పాటు హనుమకొండలోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో జరుగుతున్న ఈ పోలీస్ క్రీడల్లో తొలి రోజు ప్రారంభోత్సవ కార్యక్రమానికి వరంగల్ పోలీస్ కమిషనర్ ముఖ్య అతిథిగా హాజరయ్యి క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా పోలీస్ క్రీడాకారులు నిర్వహించిన మార్చ్‌ఫాస్ట్‌ను నిర్వహించగా, క్రీడలు నిర్వహిస్తున్న మైదానంలో పోలీస్ కమిషనర్ క్రీడా జెండాను ఎగురవేయడంతో పాటు, అకాశంలోకి పావురాలను, బెలూల్లను ఎగురవేయగా పోలీస్ క్రీడాకారులు తీసుకవచ్చిన క్రీడా జ్యోతిని పోలీస్ కమిషనర్‌కు అందజేసారు. ఈ క్రీడల ప్రారంభోత్సవం సందర్భంగా పురుషులు, మహిళలకు ఎర్పాటు చేసిన ఎనిమిది వందల మీటర్ల పరుగు పోటీలతో, వాలీబాల్ క్రీడలను కూడా పోలీస్ కమిషనర్ ప్రారంభించారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ముందుగా ఈ క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొన్న క్రీడాకారులతో పాటు, క్రీడల నిర్వహణాధికారులను పోలీస్ కమిషనర్ అభినందనలు తెలుపుతూ మూడు రోజుల పాటు నిర్వహించే ఈ క్రీడల్లో వరంగల్ పోలీస్ కమిషనరేట్‌కు సంబంధించిన మూడు జోన్లతో పాటు మొత్తం ఆరు జట్లు 12 క్రీడాంశాల్లో పోలీస్ క్రీడాకారులు పోటీ పడుతారని అలాగే ఈ క్రీడల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు త్వరలో జరిగే రాష్ట్రస్థాయి క్రీడల్లో పాల్గోనాల్సి ఉంటుందని తెలిపారు. అంతేకాకుండా క్రీడల్లో గెలుపు ఓటములు ముఖ్యం కాదని, మీరు క్రీడల్లో ప్రతిభ కనబరిచాన్నదే ముఖ్యమని అన్నారు. ఈ క్రీడల ద్వారా మీ శారీరక దారుఢ్యం పెరగడంతో పాటు, పని ఒత్తిళ్ళను అధిగమించి ఆరోగ్యంగా వుంటారని పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిపిలు రవీందర్,రాజమహేంద్రనాయక్, అదనపు డిసిపిలు రవి, సురేష్‌కుమార్, జనగామ ఏఎస్‌పి పండరీ చేతన్ నితిన్‌తో పాటు ఏసిపిలు, ఇన్స్‌స్పెక్టర్లు,ఆర్.ఐలు, ఆర్.ఎస్.ఐలు, ఎస్.ఐలతో పాటు ఇతర పోలీస్ సిబ్బంది ఈ క్రీడల్లో ఉత్సాహంగా పాల్గోన్నారు.

## ఇమ్రాన్ ఖాన్‌కు 14 ఏళ్ల జైలు శిక్ష

- అల్ ఖాదిర్ కేసులో ఇమ్రాన్, ఆయన భార్య బుష్రాకు శిక్ష
- బుష్రాకు ఏడేళ్ల జైలు శిక్ష
- ఇమ్రాన్ పై ఇప్పటి వరకు 200కు పైగా కేసులు



**మహా:** పాకిస్థాన్ ప్రధాని ఖాన్ కు మరో ఎదురుదెబ్బ తగిలింది. అల్ ఖాదిర్ కేసులో ఇమ్రాన్ ఖాన్, ఆయన సతీమణి బుష్రా బీబీలను కోర్టు దోషులుగా తేల్చింది. ఈ కేసులో ఇమ్రాన్ ఖాన్ కు 14 ఏళ్ల జైలు శిక్ష, బుష్రాకు ఏడేళ్ల జైలు శిక్షను కోర్టు విధించింది. ఇమ్రాన్ కు 10 లక్షలు, బుష్రాకు 5 లక్షల పాకిస్థానీ రూపాయల జరిమానా విధించింది. అడియాలా జైల్లో కట్టుదిట్టమైన భద్రత మధ్య న్యాయమూర్తి తుది తీర్పును చదివి వినిపించారు. అల్ ఖాదిర్ ట్రస్టు కేసు వివరాల్లోకి వెళితే... లండన్ లో ఉంటున్న పాకిస్థాన్ స్థిరాస్తి వ్యాపారి మాలిక్ రియాజ్ హుసేన్ నుంచి వసూలు చేసిన 19 కోట్ల పౌండ్లను బ్రిటన్ ప్రభుత్వం పాకిస్థాన్ కు పంపగా... ఆ సొమ్మును ఇమ్రాన్ దంపతులు గోల్ మాల్ చేశారనేది వారిపై ఉన్న ఆరోపణ. ఆ సొమ్మును జాతీయ ఖజానాలో జమ చేయకుండా... సుప్రీంకోర్టు అంతకు ముందు రియాజ్ హుసేన్ కు విధించిన జరిమానాలో కొంత మొత్తాన్ని ఆ నగదు నుంచి కట్టడించారనేది వీరిపై ఉన్న అభియోగం. దీనికి బదులుగా ఇమ్రాన్ దంపతులు నెలకొల్పబోతున్న అల్ ఖాదిర్ విశ్వవిద్యాలయానికి 57 ఎకరాలను రియాజ్ హుస్సేన్ ఇచ్చినట్టు చెపుతున్నారు. ఇమ్రాన్ పై ఇప్పటి వరకు 200కు పైగా కేసులు ఉన్నాయి. 2023 ఆగస్ట్ నుంచి ఆయన జైలు జీవితం గడుపుతున్నారు.

## వైసీపీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

### మాజీ డిప్యూటీ సిఎం ఎస్.బి.అంజాద్ భాష



**కడప :** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో నూతనంగా పదవులు పొందిన వారంతా పార్టీ ప్రతిష్టతకు కృషి చేయాలని మాజీ డిప్యూటీ సీఎం అంజాద్ బాషా సూచించారు. కడప నగరంలోని మాజీ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కార్యాలయంలో వైసిపి మహిళా జిల్లా అధ్యక్షురాలు పదవి బాధ్యతలు చేపట్టిన టిపి వెంకట సుబ్బమ్మ ఆధ్వర్యంలో శుక్రవారం ఎస్.బి.అంజాద్ బాషాను సన్మానించారు. ఈ సందర్భంగా అంజాద్ భాష మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ విధానాలను ప్రస్తుత కూటమి ప్రభుత్వ విధానాలను ప్రజల్లోకి విసిరితంగా తీసుకువెళ్లి పార్టీ ప్రతిష్టతకు కృషి చేయాలన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం అలవికానీ హామీలు ఇచ్చి ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిందని, ఇప్పుడు హామీలు అమలు చేయలేక ప్రజల్ని మోసం చేసే ప్రయత్నం చేస్తుందన్నారు. కూటమి ప్రభుత్వ వైఫల్యాలను మోసవాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి ప్రజల పక్షాన పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యులు పత్తి రాజేశ్వరి, మరియలు, నాయకురాల్లు రత్నకుమారి, తులసమ్మ, మల్లేశ్వరి, భాగ్యమ్మ, శివమ్మ, సావిత్రమ్మ, శ్రీదేవి, హైమావతి, తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం: మంత్రి సీతక్క

### నిర్మల్ లో జరిగిన కార్యాచరణ ప్రణాళిక సమీక్ష సమావేశానికి హాజరు

**సంక్షేమ పథకాల్లో పేదలకు తొలి ప్రాధాన్యత..అర్హు లందరికీ సంక్షేమ పథకాలు**

**ఈ నెల 24 వరకు పూర్తి జాబితా సిద్ధం చేయాలని ఆదేశాలు**





**నిర్మల్ మహా :** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని పంచాయతీరాజ్,గ్రామీణాభివృద్ధి స్త్రీశిశుసంక్షేమ శాఖ, జిల్లా ఇంచార్జి మంత్రి సీతక్క అన్నారు. నిర్మల్ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జరిగిన ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా స్థాయి కార్యాచరణ ప్రణాళిక సమీక్షసమావేశానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సమీక్ష సమావేశంలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డ్స్, ఇందిరమ్మ ఇల్లు, కలెక్టర్ల కార్యాచరణ అనే అంశాలపై సమీక్ష నిర్వహించారు. ముందుగా తమ తమ నియోజకవర్గాల్లో ఉన్న సమస్యలను సంబంధిత ఎమ్మెల్యేలు మంత్రి దృష్టికి తెచ్చారు. తమ నియోజకవర్గాల్లో ఉన్న పేదలకు రేషన్ కార్డులను మంజూరు చేయాలని సూచించారు. రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న వారిని ప్రత్యేక సమావేశాలు నిర్వహించి నిష్పక్షపాతంగా అర్హులను ఎంపిక చేయాలన్నారు. రైతులకు రైతు భరోసా తో పాటు రైతు కూలీలకు ఆత్మీయ భరోసాను అందించేందుకు ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. ఇటీవల మున్సిపాలిటీలో చేరిన కొన్ని గ్రామాలకు సైతం ఆత్మీయ భరోసాను వర్తింపజేయాలని కోరారు. ఈ విషయాలపై నిర్మల్ జిల్లా కలెక్టర్ స్పందించి సూచన సలహాలపై తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం మంత్రి సీతక్క మాట్లాడుతూ అర్హులైన లబ్దిదారులకు సంక్షేమ పథకాలు అందేలా క్షేత్ర స్థాయిలో ఫీల్డ్ వెరిఫికేషన్ చేయాలనీ , నాలుగు పథకాల అమలు కు సంబంధించి పూర్తి స్థాయిలో ఈ నెల 24 వరకు జాబితాను అందించాలని అధికారులను ఆదేశించారు.అధికారులు పూర్తి బాధ్యతతో వ్యవహరించి పేదరికం లో ఉన్న వారిని, దారిద్ర్య రేఖకు దిగువనున్న వారిని గుర్తించి వారికి లబ్ధిచేకూరేలా పకడ్బందీగా ఫీల్డ్ వెరిఫికేషన్ జరగాలని ఆన్నారు. రైతు భరోసా, , ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల కు సంబంధించి ఈ నాలుగు పథకాల అమలు కు 26న శ్రీకారం చుట్టనున్నట్లు తెలుపుతూ ఈ ప్రక్రియను సజావుగా విజయవంతం చేయాలని ఆన్నారు.వెనుకబడిన అదిలాబాద్ జిల్లాను అన్ని రంగాల్లో ముందుంచేందుకు అధికారులు కృషి చేయాలని సూచించారు. ప్రతి పేద ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందెందుకు పనిచేయాలన్నారు. రేషన్ కార్డుల ఎంపిక ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో పేదలకు మొదటి ప్రాధాన్యతను ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. వెనుకబడిన జిల్లాలో పనిచేసేందుకు అధికారులు మనస్ఫూర్తిగా ఉండాలని సూచించారు లేనట్లయితే ఎంతటి వారినైనా వదిలిపెట్టేది లేదని హెచ్చరించారు. ఈ సమీక్ష సమావేశంలో నాలుగు జిల్లాల కలెక్టర్లతో పాటు ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## రేపటి నుండి విశాఖ టు చర్లపల్లికి ప్రత్యేక రైళ్లు

**హైదరాబాద్, మహా :** సంక్రాంతి పండుగ వేడుకలు ముగిశాయి. పండుగ సందర్భంగా తమ స్వగ్రామాలకు వెళ్లిన నగర వాసులు, ఉద్యోగులు అందరూ హైదరాబాద్ కు తిరుగు ప్రయాణం అయ్యా రు. దీంతో విజయవాడ - హైదరాబాద్ జాతీయ రహదారిపై రద్దీ నెలకొంది. దీంతో బుధ, గురువారాల్లో సుమారు 95వేల వాహనాలు నగరంలోకి వచ్చినట్లు అధికారులు పేర్కొంటున్నారు. టోల్ ప్లాజాల వద్ద ట్రాఫిక్ నిలిచిపోకుండా ఎప్పటి కప్పుడు వాహనాలను పంపించేలా అధికారులు ఏర్పాట్లు చేశారు. అయితే భారీ సంఖ్యలో వాహనాలు విజయవాడ - హైదరా బాద్ జాతీయ రహదారిపైకి రావడంతో ట్రాఫిక్ నిలిచి పోయి వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు. ఏపీ, తెలంగాణ,ప్రజలు రైల్వే సదుపాయం ఉండ టంతో హైదరాబాద్, ఆంధ్ర ప్రదేశ్ ,రావడానికి రైల్వేను ఆశ్రయిస్తారు. ఈ క్రమంలో సంక్రాంతి పండగ ముగియడంతో ఏపీలోని అనేక ప్రాం తాల ప్రజలు హైదరాబాద్ వచ్చేందుకు రైళ్లను ఆశ్రయిస్తున్నారు. దీంతో రైళ్లలో విపరీతమైన రద్దీ నెలకొంది. ఈ క్రమంలో దక్షిణ మధ్య రైల్వే ప్రయాణికులకు గుడ్ న్యూస్ చెప్పింది. సంక్రాంతి రద్దీ నేపథ్యంలో ప్రత్యేక రైళ్లు నడుపుతున్నట్లు తెలిపింది. ఈ రైళ్లు 18, 19 తేదీల్లో విశాఖపట్టణం నుంచి చర్లపల్లి వరకు నడవనున్నాయి. విశాఖ చర్లపల్లి భువనే శ్వర్ రైలు.. 18వ తేదీన రాత్రి 7.45 గంటలకు విశాఖలో బయలుదేరు తుంది. 19వ తేదీ ఉదయం 7గంటలకు చర్లపల్లికి చేరుతుంది. 19వ తేదీ ఉదయం 9గంటలకు చర్లపల్లిలో బయలుదేరి సాయంత్రం 7.30గంటలకు విశాఖ చేరుకుంటుంది.

## బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థులకు మద్దతు ప్రకటించిన తపస్



**హైదరాబాద్,మహా:** రాష్ట్రంలో త్వరలో జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి బీజేపీ బలపరిచిని ముగ్గురు అభ్యర్థులకు తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(తపస్) మద్దతు ప్రకటించింది. శుక్రవారం హయత్ నగర్ లో తపస్ రాష్ట్ర కమిటి, జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులతో రాష్ట్ర అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి హన్మంతరావు, నవాత్ సురేష్ లు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఉమ్మడి కరీంనగర్ - నిజామాబాద్ - మెదక్ - ఆదిలాబాద్ ఉపాధ్యాయ నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమరయ్య, ఉమ్మడి కరీంనగర్ - నిజామాబాద్ - మెదక్ - ఆదిలాబాద్ పట్టభద్రుల నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి సి .అంజిరెడ్డి, ఉమ్మడి వరంగల్ - ఖమ్మం - నల్గొండ ఉపాధ్యాయ నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి సరోత్తం రెడ్డి తపస్ సమావేశానికి హాజరై ఈ ఎన్నికల్లో తమకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ సమావేశానికి బీజేపీ ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తనను ఎమ్మెల్సీగా గెలిపించి ఉపాధ్యాయుల సమస్యలపై చట్టసభలో మాట్లాడేలా చేయడంలో తపస్ కీలక పాత్ర పోషించిందని గుర్తు చేశారు. ఇప్పుడు బీజేపీ బలపరిచిన ముగ్గురు ఎమ్మెల్సీ అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా తపస్ రాష్ట్ర కమిటీ, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులతో మాట్లాడి సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఈ సమావేశం లో అభ్యర్థులు మల్క కొమరయ్య, సీ. అంజిరెడ్డి, పులి సరోత్తం రెడ్డి, ఏబీఆర్ఎస్ఎం ప్రతినిధులు లక్ష్మణ్ జీ, విష్ణువర్ధన్ రెడ్డి, వెంకట్రావు, రాష్ట్ర పదాధికారులు నరేందర్ రావు, పాపిరెడ్డి, రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శులు బండి రమేష్, తెల్కలపల్లి పెంటయ్య, రామకృష్ణ రెడ్డి లు పాల్గొన్నారు.

## రెండు రోజుల పాటు నీటి సరఫరా బంద్

### ప్రధాన పైప్ లైన్ లీకేజీ కి కొనసాగుతున్న మరమత్తు పనులు

**వరంగల్, మహా:** వరంగల్ నగరంలోని దేశాయిపేట ఫిల్టర్ బెడ్ కు నీరు చేరే ప్రధాన పైపులైన్ కు పేరుకవాడ ప్రాంతం లోని పూల రంగయ్య కిరాణ దుకాణం వద్ద ఏర్పడ్డ లీకేజీ కి మరమ్మత్తు పనులు కొనసాగుతున్నందున నేడు రేపు (శని ఆదివారాల్లో)రెండు రోజుల పాటు నీటి సరఫరా జరగదని బల్దియా ఈ ఈ శ్రీ రామోజు శ్రీనివాస్ నేడొక ప్రకటనలో తెలిపారు. ఇట్టి కారణం గా కేఎంసి వాటర్ ట్యాంక్ కంటి (ఐ హాస్పిటల్)దవాఖాన వాటర్ ట్యాంక్ రంగంపేట మట్టెవాడ కొత్తవాడ రామన్నపేట పోతన నగర్ హంటర్ రోడ్ ప్రాంతంలోని సంతోషిమాత కాలనీ గాయత్రి నగర్ శాయంపేట లోని కొంత ఏరియా లో రెండు రోజుల పాటు నీటి సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయా ప్రాంతల కు చెందిన ప్రజలు గమనించి సహకరించారని ఈ కోరారు.

## గ్రూప్ 2 కీ విడుదల

**హైదరాబాద్, మహా:** గ్రూప్ 2 పరీక్ష ప్రిలిమినరీ కీ ని టీజీపీఎస్సీ శుక్రవారం విడుదలచేసింది. డిసెంబర్ 15, 16 న గ్రూప్ 2 పరీక్షల నిర్వహణ జరగ్గా, ఇపుడు కీ విడుదల చేశారు. కీపైన అభ్యంతరాలు ఉంటే ఈ మెయిల్ ద్వారా టిజిపిఎస్సీ అభ్యంతరాలను స్వీకరించనుంది.

## ఆస్ట్రేలియా పర్యటనలో పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్

### తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ ఛైర్మన్ శివసేనారెడ్డి నేతృత్వంలో కొనసాగుతున్న పర్యటన



**మహా:** పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఆస్ట్రేలియా పర్యటనలో ఉన్నారు. తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ ఛైర్మన్ శివసేనారెడ్డి నేతృత్వంలో పర్యటన కొనసాగుతోంది. విక్టోరియా రాష్ట్రం మెల్‌బోర్న్ నగరంలో ప్రభుత్వ అధికారుల ప్రతినిధి బృందంతో రాష్ట్ర బృందం సమావేశమైంది. క్రీడలకు అధిక ప్రాధాన్యం ఇచ్చే ఆ రాష్ట్ర అధికారులతో క్రీడలపై రాష్ట్ర బృందం చర్చించింది. క్రీడలు, మౌలిక వసతులపై అధ్యయనం చేసేందుకు ఆస్ట్రేలియాలో తెలంగాణ రాష్ట్ర ప్రతినిధుల బృందం పర్యటించింది. ఆస్ట్రేలియాలో పర్యటిస్తున్న రాష్ట్ర బృందంలో కరాటే రాష్ట్ర అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్, ప్రభుత్వ సలహాదారు క్రీడలు జీతేందర్ రెడ్డి, స్పోర్ట్స్ ఛైర్మన్ శివసేనారెడ్డి, స్పోర్ట్స్ ఎండీ సోనీ బాల, హాకీ ఫెడరేషన్ రాష్ట్ర ఛైర్మన్ మహ్మద్ ఫహీమ్ ఖురేషి, రాజ్యసభ సభ్యుడు అనిల్‌కుమార్ యాదవ్ ఉన్నారు. క్రీడలకు పెద్ద పీఠ వేస్తున్న ఆస్ట్రేలియా దేశంలో రాష్ట్ర ప్రతినిధుల బృందం పర్యటిస్తోంది. తెలంగాణ రాష్ట్రంలోనూ క్రీడలకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని సీఎం నిర్ణయించగా, అక్కడి వసతులను నేతలు అధ్యయనం చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో యువతను క్రీడల వైపు ఆకర్శించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ప్రత్యేకంగా క్రీడా విశ్వవిద్యాలయం ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుని ఫోర్త్ సిటీలో 700 ఎకరాలు కేటాయించింది. క్రీడలు, మౌలిక వసతులపై ఆస్ట్రేలియాలో రాష్ట్ర ప్రతినిధుల బృందం అధ్యయనం చేస్తోంది.

## డ్రగ్స్ వ్యతిరేక ప్రచార పోస్టర్‌ను విడుదల

### తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ ఆధ్వర్యంలో ప్రచారం అభినందించిన మంత్రి

**వరంగల్, మహా:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డ్రగ్స్ రహిత తెలంగాణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్న సంకల్పంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపు మేరకు డ్రగ్స్, మత్తు పదార్థాల పట్ల రాష్ట్ర ప్రజలను జాగృతం చేయాలని తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ రాష్ట్రవ్యాప్త ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నది. ఈ కార్యక్రమంలో భాగంగా వరంగల్ జిల్లాలో నిర్వహించబోయే డ్రగ్స్ వ్యతిరేక ప్రచార కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ను రాష్ట్ర రెవెన్యూ పౌర సంబంధాల శాఖ మంత్రి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు పురుషోత్తం నారగోని, ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్, వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు కృష్ణ, శ్రీనాథ్, ములుగు జిల్లా అధ్యక్షుడు రాజు, తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయాలకు అతీతంగా అన్ని వార్డులను అభివృద్ధి చేశాం :ఛైర్మన్ వెన్ రెడ్డి రాజు



**చౌటుప్పల్, మహా:** మున్సిపాలిటీని రాష్ట్రంలోనే మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు ఐదు సంవత్సరాలుగా పనిచేశానని మున్సిపల్ ఛైర్మన్ వెన్ రెడ్డి రాజు అన్నారు. అందులో భాగంగా రూ.150 కోట్ల రూపాయలతో చౌటుప్పల్లో అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించామని అందుకు ప్రజలందరి సహకారం కూడా లభించిందని అన్నారు. శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో ఆయన విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు. రాజకీయాలకు అతీతంగా మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డులలో రోడ్ల నిర్మాణాన్ని చేపట్టామని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో చౌటుప్పల్ లో ఎన్నో అభివృద్ధి పనులు చేశామని అన్నారు. 55 కోట్ల మున్సిపల్ నిధులు 45 కోట్లు ఇతర నిధులతో రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేశామని మున్సిపాలిటీ పరిధిలోని ప్రధాన లింక్ రోడ్ల నిర్మాణం ఇప్పటికే పూర్తయిందని మరో రెండు రోడ్ల నిర్మాణం కోసం ప్రతిపాదనలు సిద్ధంగా ఉన్నాయని అన్నారు. అదేవిధంగా మున్సిపాలిటీలో ప్రధాన సమస్య అయిన మంచినీటి కోసం నాలుగు ట్యాంకుల నిర్మాణానికి పనులు ప్రారంభించామని అవి ప్రస్తుతం పురోగతిలో ఉన్నాయని అన్నారు. తంగడపల్లి రోడ్డు విస్తరణ పనులు పూర్తి చేశామని లైటింగ్ ఏర్పాటు చేయాల్సి ఉందని తెలిపారు.అదే విధంగా ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణం కోసం 10 కోట్లతో పనులు ప్రారంభమయ్యాయి అని తెలిపారు. చిన్న కొండూరు రోడ్డు విస్తరణకు పనులు త్వరలో ప్రారంభం అవుతాయని ఎమ్మెల్యే ఆ వైపుగా ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. బంగారుగడ్డ స్మశాన వాటిక పనులు. కోటి రూపాయలతో ప్రారంభం అయినప్పటికీ కాంట్రాక్టర్ ఇతర నిర్లక్ష్యాల వల్ల కాస్తంత అసంపూర్తిగా ఉందని ఎమ్మెల్యే సహకారంతో అది కూడా పూర్తి చేస్తామని అన్నారు. 28 రాష్ట్రాల ప్రజలు చౌటుప్పల్ లో నివాసం ఉంటున్నారని వారందరి సమస్యలను తీర్చేందుకు కరోనా సమయంలో మున్సిపల్ సిబ్బందితో కలిసి పని చేశామని గుర్తు చేశారు. రాబోయే ఐదు సంవత్సరాలలో చౌటుప్పల్ నగరం దిల్ సుఖ్ నగర్ ను తలపించేలా ఉంటుందని ఆ వైపుగా ఇప్పటికే ప్రతిపాదనలు సిద్ధం అయ్యాయని అన్నారు. ప్రజల సహకారంతోనే చౌటుప్పల్ మున్సిపాలిటీ మోడల్ మున్సిపాలిటీగా చేసేందుకు పని చేశామని గుర్తు చేశారు. చౌటుప్పల్ వరకు మెట్రో రైలు మార్గం కోసం ఎమ్మెల్యే తో కలిసి ప్రభుత్వానికి విన్నవించామని త్వరలోనే అది కూడా సాధ్యమవుతుందని అన్నారు. ఈ ఐదు సంవత్సరాల కాలంలో సహకరించిన మున్సిపల్ పాలకవర్గానికి, ప్రజలకు,మీడియాకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్ పాల్గొన్నారు.




### ఎలక్ట్రిక్ కారు ఈ-విటారాను
## ఆవిష్కరించిన మారుతీ సుజుకీ

**ఢిల్లీ, మహా:** మారుతీ సుజుకీ కంపెనీ ఇవాళ ఎలక్ట్రిక్ కారు ఈవిటారాను ఆవిష్కరించింది. తొలిసారి మారుతీ కంపెనీ బ్యాటరీ ఎలక్ట్రిక్ వాహనాన్ని లాంచ్ చేసింది. ఈ కారును సుమారు వంద దేశాలకు ఎగుమతి చేయనున్నది. ఢిల్లీలోని భారత్ మొబిలిటీ ఆటో షోలో ఈవిటారా మోడల్‌ను రిలీజ్ చేశారు. ఈ నేపథ్యంలో సుజుకీ మోటారు ప్రెసిడెంట్ తోషిహిరో సుజుకీ మాట్లాడుతూ.. ఎలక్ట్రిక్ ఎస్‌యూవీ మోడల్‌ను.. యురోప్,జపాన్‌తో పాటు వేర్వేరు ప్రాంతాలకు ఎగుమతి చేయనున్నట్లు చెప్పారు. మారుతీ సుజుకీ ఇండియా కంపెనీలో 58 శాతం వాటా సుజుకీ మోటార్ కార్పొరేషన్‌కు ఉన్నది. అయితే ఈ మోడల్ కార్ల ఉత్పత్తి కోసం ఇండియాను హబ్‌గా మార్చుకోవాలని ఆ కంపెనీ భావిస్తున్నది. గుజరాత్‌లోని మారుతీ సుజుకీ ప్లాంట్‌లో ఈవిటారా కార్లను ఉత్పత్తి చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈవిటారాలో రెండు బ్యాటరీల ఆప్షన్ కల్పించారు. 49కివాగ , 61కిలోవాట్ హవర్ బ్యాటరీలు దీంట్లో ఉంటాయి. సింగిల్ ఛార్జ్‌తో ఇది సుమారు 500 కిలోమీటర్ల దూరం ప్రయాణించగలదు.

# మార్కెట్ అంచనాలు బ్రేక్

**తృతీయ త్రైమాసికంలో విప్రో రూ.3,354 కోట్ల నికర లాభం.. రూ.6 ఇంటరిండివిడెండ్..!**

ప్రముఖ ఐటీ దిగ్గజం విప్రో ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తృతీయ త్రైమాసికం ఆర్థిక ఫలితాల్లో మార్కెట్ అంచనాలను బ్రేక్ చేసింది. గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే 202425 ఆర్థిక సంవత్సర డిసెంబర్ త్రైమాసికంలో 24.4 శాతం వృద్ధితో రూ.3,354 కోట్ల నికర లాభం గడించింది. త్రైమాసికం ప్రాతిపదికన విప్రో 4.6 శాతం లాభాలు పొందింది. అయితే కంపెనీ ఆదాయం మాత్రం స్వల్పంగా 0.5శాతం వృద్ధితో రూ.22,319 కోట్లుగా కొనసాగింది. మార్కెట్ అంచనాలను బ్రేక్ చేసిన నేపథ్యంలో వాటాదారులకు విప్రో తన షేర్‌పై రూ.6 ఇంటరిమ్ డివిడెండ్ ఇస్తున్నట్లు శుక్రవారం రెగ్యులేటరీ ఫైలింగ్‌లో తెలిపింది. అయితే, మార్చి త్రైమాసికం గైడెన్స్ ప్రకారం నికరలాభం ఒకశాతం తగ్గొచ్చునని అంచనా వేసింది. ఐటీ సర్వీసెస్ బిజినెస్ నుంచి 2,602 మిలియన్ల డాలర్ల నుంచి 2,665 మిలియన్ల డాలర్ల మధ్య ఆదాయం లభిస్తుందని పేర్కొంది. గత 12 నెలల్లో సంస్థ నుంచి ఉద్యోగుల అట్రిక్షన్లు 15.3శాతంగా నమోదయ్యాయి. సెప్టెంబర్ త్రైమాసికంలో 14.5 శాతం అట్రిక్షన్లు రికార్డయ్యాయి.

ఇక షేర్‌పై రూ.6 ఇంటరిం డివిడెండ్ జారీకి ఈ నెల 28వ తేదీని ఖరారు చేసినట్లు విప్రో తెలిపింది. వచ్చేనెల 15న ఇంటరిం డివిడెండ్ చెల్లిస్తుంది. ఇంతకు ముందు 2023 జనవరి, 2024 జనవరిల్లో రూపాయి,2022 ఏప్రిల్‌లో రూ.5 ఇంటరిం డివిడెండ్ చెల్లించింది. ఆర్థిక ఫలితాల వెల్లడి నేపథ్యంలో శుక్రవారం విప్రో షేర్ 2.15 శాతం పతనంతో రూ.281.85 వద్ద ముగిసింది. బీఎస్‌ఈలో ఇంట్రాడే ట్రేడింగ్‌లో రూ.288.05 నుంచి రూ.280.75 మధ్య తచ్చాడింది.



# మూడు శాతం వృద్ధి చెందిన రిలయన్స్ షేర్.. కారణమిదే..!

దేశీయ స్టాక్ మార్కెట్లో శుక్రవారం రిలయన్స్ షేర్లు దాదాపు మూడు శాతం లాభాలతో ముగిశాయి. గురువారం రిలయన్స్ ఇండస్ట్రీస్ మూడో త్రైమాసికంలో 7.4శాతం నికర లాభం గడించిన సంగతి తెలిసిందే. బీఎస్‌ఈలో రిలయన్స్ షేర్ 2.57 శాతం వృద్ధితో రూ.1301.30 వద్ద ముగిసింది. అంతర్గత ట్రేడింగ్‌లో 4.44శాతం పుంజుకుని రూ.1,3265. 10లకు దూసుకెళ్లింది. మరోవైపు ఎన్ఎస్ఈలో రిలయన్స్ షేర్ 2.64శాతం వృద్ధితో రూ.1,300 వద్ద స్థిరపడింది. అంతర్గత ట్రేడింగ్‌లో 4.70 శాతం వరకూ వృద్ధితో రూ.1,326 వరకూ పెరిగింది. దీంతో కంపెనీ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.44,115.55 కోట్లు పెరిగి రూ.17,60,967.69 కోట్లకు చేరుకుంది. బీఎస్‌ఈలో 15.14 లక్షల షేర్లు, ఎన్ఎస్ఈలో 293.66 లక్షల షేర్లు ట్రేడయ్యాయి. రిటైల్ బిజినెస్ పుంజుకోవడం, టారిఫ్‌ల పెంపుతో జియో ఆదాయం పెంపు, ఆయిల్ అండ్ గ్యాస్‌తో కూడిన పెట్రో కెమికల్ బిజినెస్ నికరంగా లాభాలు గడించడంతో డిసెంబర్ త్రైమాసికంలో రిలయన్స్ 7.4 శాతం వృద్ధితో రూ.18,540 కోట్ల నికర లాభం గడించింది. ఏడాది క్రితం అంటే 202324 తృతీయ త్రైమాసికంలో రూ.17,265 కోట్ల నికర లాభం పొందింది.



# మూడు రోజుల లాభాలకు బ్రేక్..
## నష్టాల్లో ముగిసిన సూచీలు..

భారతీయ స్టాక్ మార్కెట్లు నష్టాల్లో ముగిశాయి. వరుసగా మూడు సెషన్లలో లాభపడ్డ సూచీలు శుక్రవారం నష్టాల్లోకి జారుకున్నాయి. విదేశీ పెట్టుబడుల ఉపసంహరణ, ప్రపంచ మార్కెట్లలో మందగమనం నేపథ్యంలో మార్కెట్లు ఫ్లాట్‌గా మొదలయ్యాయి. ఆ తర్వాత సూచీలు నష్టాల్లోకి జారుకున్నాయి. క్రితం సెషన్ (77,042.82)తో పోలిస్తే 77,069.19 పాయింట్ల వద్ద స్వల్ప లాభాల్లో మొదలైంది. ఇంట్రాడేలో 77,069.19 పాయింట్ల గరిష్ఠాన్ని తాకిన సెన్సెక్స్.. ఒక దశలో 76,263.29 పాయింట్ల కనిష్ఠానికి పడిపోయింది. చివరకు 423.49 పాయింట్ల నష్టంతో 76,619.33 వద్ద ముగిసింది. నిఫ్టీ 108.60 పాయింట్లు పతనమై.. 23,203.20 వద్ద స్థిరపడింది. ట్రేడింగ్‌లో దాదాపు 1,975 షేర్లు లాభపడగా.. మరో 1,797 షేర్లు పతనమయ్యాయి. ఇన్ఫోసిస్, యాక్సిస్ బ్యాంక్, శ్రీరామ్ ఫైనాన్స్, కోటక్ మహీంద్రా బ్యాంక్, విప్రో నిఫ్టీలో నష్టాలను చవిచూశాయి. బీపీసీఎల్, రిలయన్స్ ఇండస్ట్రీస్, హిందాల్కో ఇండస్ట్రీస్, నెస్లే ఇండియా, హిందాల్కో ఇండస్ట్రీస్ ఉన్నాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్, స్మాల్ క్యాప్ సూచీలు ఫ్లాట్‌గా ముగిశాయి. ఐటీ, బ్యాంక్ సూచీలు ఒక్కొక్కటి 2శాతం పతనం కాగా.. ఆయిల్, గ్యాస్, పవర్, ఎఫ్ఎంసీజీ, పీఎస్‌యూ క్యాపిటల్ గూడ్స్, రియాలిటీ, మెటల్ సూచీలు ఒక్కొక్కటి ఒకశాతం వరకు పెరిగాయి.

## 31 నుంచి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు..!



పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ఈ నెల 31 నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ నెల 31న పార్లమెంట్ ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగిస్తారు. ఫిబ్రవరి ఒకటో తేదీన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వచ్చే ఆర్థిక సంవత్సరం (2025 26) బడ్జెట్‌ను పార్లమెంట్‌కు సమర్పిస్తారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ఏప్రిల్ నాలుగో తేదీన ముగుస్తాయి. తొలి విడత సమావేశాలు ఈ నెల 31 నుంచి ఫిబ్రవరి 13 వరకూ, మలి విడత సమావేశాలు మార్చి 10 నుంచి ఏప్రిల్ నాలుగో తేదీ వరకూ కొనసాగుతాయి.



# దేశం-విదేశం NATIONAL-INTERNATIONAL






# భారత్ స్వర్గధామం

## భవిష్యత్ ఎలక్ట్రిక్ వాహనాలదే..

- ఎలక్ట్రిక్ మొబిలిటీ రంగానికి భారీ సబ్సిడీలు
- ఫ్రేమ్2 పథకం కింద రూ.8000 కోట్లకు పైగా సబ్సిడీ ఇచ్చాం
- పట్టణీకరణతో ఆటోరంగంలో పురోగతి
- భారత్ మొబిలిటీ ఎక్స్ పో 2025 ప్రారంభించిన మోదీ
- 25 కోట్ల వాహనాలకు డిమాండ్ ఉంది

**ఢిల్లీ, మహా :** భారత్ పెట్టుబడులకు స్వర్గధామమని, భవిష్యత్ అంతా 'ఈవీ' లదేనని ప్రధాని మోదీ అన్నారు. ఢిల్లీలో శుక్రవారం నుంచి 22వ తేదీ వరకు కొనసాగే భారత్ మొబిలిటీ ఎక్స్ పో 2025ను ప్రధాని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ--- గ్రీన్ టెక్నాలజీ, ఈవీలు, హైడ్రోజన్ ఇంధనం, జీవ ఇంధనాల అభివృద్ధిపై భారతదేశం దృష్టి సారిస్తోందన్నారు. మేక్ ఇన్ ఇండియా కార్యక్రమం దేశంలో ఆటో పరిశ్రమ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించిందన్నారు. ఈ దశాబ్దం చివరికి ఎలక్ట్రిక్ వాహనాల అమ్మకాలు ఎనిమిది రెట్లు పెరుగుతాయన్నారు. దేశంలో ఎలక్ట్రిక్ మొబిలిటీ విస్తరణకు ప్రభుత్వం విధానపరమైన నిర్ణయాలు తీసుకుంటుందని వెల్లడించారు.. దిగ్గజ వ్యాపారవేత్తలు రతన్ టాటా, ఒసాము సుజుకీ భారతదేశ ఆటో రంగం వృద్ధికి.. మధ్య తరగతి ప్రజల కలను నెరవేర్చడానికి ఎంతో సహకారం అందించారని ప్రశంసలు కురిపించారు.


### ఈవీలకు సబ్సీడీలు

ఈవీల అమ్మకాలను ప్రొత్సహించేందుకు అయిదేళ్ల క్రితం ప్రారంభించిన ఫ్రేమ్-2 పథకం కింద రూ.8000 కోట్లకు పైగా సబ్సిడీగా ఇచ్చామని ప్రధాని పేర్కొన్నారు. దీంతో 16లక్షలకు పైగా ఎలక్ట్రిక్ బస్సులు రోడ్లపై తిరుగుతున్నాయన్నారు. ఢిల్లీలోనే 1200కంటే ఎక్కువ ఎలక్ట్రిక్ బస్సులు నడుస్తున్నాయన్నారు. ఒకప్పుడు దేశంలో నాణ్యమైన రోడ్లు లేకపోవడంతో ప్రజలు కార్లు కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపకపోయేవారని పేర్కొన్నారు. ప్రస్తుతం ఆ పరిస్థితి మారుతుండటంతో కార్లకు డిమాండ్ పెరుగుతోందన్నారు. ఏడాదికి దాదాపు 2.5 కోట్ల కార్లు విక్రయమవుతున్నాయని తెలిపారు. పెరుగుతున్న మధ్య తరగతి, వేగవంతమైన పట్టణీకరణ, సరసమైన వాహనాలు భారతదేశంలో ఆటో రంగాన్ని ముందుకు తీసుకు వెళుతున్నాయని ప్రధాని పేర్కొన్నారు. దాదాపు 25కోట్ల మంది ప్రజలు పేదరికం నుంచి బయటపడ్డారని, వీరు వాహనాలను కొనుగోలు చేయాలనుకుంటున్నారని చెప్పారు. ఈవీలను ప్రొత్సహించడానికి పలు ప్రాంతాల్లో ఛార్జింగ్ పాయింట్లను ఏర్పాటు చేశామన్నారు.

## పార్లమెంట్ సమావేశాల షెడ్యూల్ ఖరారు

**31 నుండి బడ్జెట్ సమావేశాలు**

**ఫిబ్రవరి 1 నుండి బడ్జెట్**



**ఢిల్లీ, మహా:** పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు ఖరారయ్యారు. రెండు విడతలుగా జరిగే ఈ సమావేశాల్లో తొలి విడత జనవరి 31 నుంచి ఫిబ్రవరి 13 వరకు జరుగుతాయి. రెండో విడత సమావేశాలు మార్చి 10 నుంచి ఏప్రిల్ 4 వరకూ జరుగుతాయి. పార్లమెంటు సమావేశాల షెడ్యూల్ ప్రకారం, ఈనెల 31న పార్లమెంటులో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగంతో సమావేశాలు ప్రారంభవుతాయి. ఫిబ్రవరి 1న 202526 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన సాధారణ బడ్జెట్‌ను కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంటులో ప్రవేశపెడతారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల కారణంగా ఫిబ్రవరి 5న, రవిదాస్ జయంతి నేపథ్యంలో ఫిబ్రవరి 12న పార్లమెంటు కార్యకలాపాలకు సెలవు ఇవ్వాలని నిర్ణయించారు.

# వందే భారత్ స్లీపర్ ట్రయల్స్ విజయవంతం..!

## వచ్చేవారం RDSO సర్టిఫికెట్..!

భారతీయ రైల్వే ప్రతిష్ఠాత్మకంగా తీసుకువస్తున్న రైలు వందే భారత్ స్లీపర్. ఈ రైలు ట్రయల్ రన్ ముంబయి సెంట్రల్ - అహ్మదాబాద్ మధ్య విజయవంతంగా పూర్తయ్యింది. ట్రయల్‌లో భాగంగా ఉదయం 7.29 గంటలకు రైలు అహ్మదాబాద్ నుంచి బయలుదేరి మధ్యాహ్నం 1.50 గంటలకు ముంబయి సెంట్రల్ చేరుకుంది. మధ్యాహ్నం మళ్లీ ముంబయి సెంట్రల్ నుంచి అహ్మదాబాద్‌కు ప్రయాణం మొదలుపెట్టింది. ట్రయల్ రన్ విజయవంతమైన నేపథ్యంలో.. డేటాను విశ్లేషించిన తర్వాత రీసెర్చ్ డిజైన్స్ అండ్ స్టాండర్డ్స్ ఆర్గనైజేషన్ (RDSO) తుది సర్టిఫికెట్‌ను జారీ చేయనున్నది. ఆర్‌డీఎస్ఓ ట్రయల్స్‌ను పరిశీలిస్తున్నది. ఆ తర్వాత రైలు గరిష్ఠ వేగంపై రైల్వే భద్రతా కమిషన్ ద్వారా మూల్యాంకనం చేయనున్నారు.

ఆ తర్వాతే వందే భారత్ స్లీపర్ రైలుకు అధికారిక ధ్రువీకరణ పొందుతాయి. అన్ని టెస్టుల్లో పాస్ అయిన తర్వాత మాత్రమే రెగ్యులర్ సర్వీస్ కోసం భారతీయ రైల్వేకు అప్పగిస్తారు. ఇటీవల నిర్వహించిన ట్రయల్స్‌లో వందే భారత్ స్లీపర్ ఇప్పటికే 180 కిలోమీటర్ల గరిష్ఠ వేగాన్ని అందుకున్నది. సమాచారం మేరకు.. వచ్చేవారంలో వందే భారత్ స్లీపర్ రైలుకు సర్టిఫికెట్ జారీ చేయనున్నట్లు తెలుస్తుంది. ఆ తర్వాత రైల్వే బోర్డు సర్వీసు రూట్‌పై తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. ట్రయల్స్‌లో భాగంగా ఈ నెల 2న రాజస్థాన్‌లోని బుండి జిల్లాలోని కోటా - లాబన్ మధ్య స్లీపర్ రైలు గరిష్ఠ వేగం 180 కిలోమీటర్లను చేరుకుంది. అంతకు ముందు రోహల్ ఖుర్ద్ - కోటా మధ్య సైతం 180 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించింది. కోటానాగ్దా, రోహల్ ఖుర్ద్‌చౌ మహలా సెక్షన్లలో మాత్రం వరుసగా 170 కిలోమీటర్లు, 160 కిలోమీటర్ల వేగంతో దూసుకెళ్లింది.వందే భారత్ స్లీపర్ రైలులో మొత్తం 16 కోచ్‌లుంటాయి. ఇందులో 11 థర్డ్ ఏసీ టైర్ కోచ్‌లుంటాయి. నాలుగు సెకండ్ ఏసీ టైర్ కోచ్‌లు, ఒకటి ఫస్ట్ ఏసీ కోచ్ ఉంటుంది. అన్నింట్లో ప్రత్యేకంగా చార్జింగ్ పోర్ట్‌లు, ఫోల్డబుల్ స్నాక్ టేబుల్, ఇంటిగ్రేటెడ్ లైటింగ్ సిస్టమ్, ల్యాప్‌టాప్ చార్జింగ్ సెటప్ తదితర అధునాతన ఫీచర్స్‌ను సైతం రైల్వేశాఖ జోడించింది. ఫస్ట్ ఏసీ కోచ్‌లో 24 బెర్తుంటాయి. ఇక సెకండ్ ఏసీ కోచ్‌లో 48 సీట్లు ఉంటాయి. థర్డ్ ఏసీ కోచ్‌లోని ఐదింటిలో 67 బెర్తులు, మరో నాలుగింట్లో 55 బెర్తుల చొప్పున ఉంటాయి. రైలు సహాయక సిబ్బంది కోసం సైతం 38 ప్రత్యేక బెర్తులంటాయి. దృష్టిలోపం ఉన్న ప్రయాణికులకు సహాయం అందించేందుకు బ్రెయిలీ నావిగేషన్ సైతం అమర్చారు.



## ఎంపీ ప్రియా సరోజ్‌తో రింకు సింగ్ నిశ్చితార్థం..?
### వార్తలపై క్లారిటీ తుఫానీ సరోజ్..!

టీమిండియా యువ బ్యాట్స్‌మెన్ రింకు సింగ్ ఓ ఇంటివాడు కాబోతున్నాడని.. సమాజ్‌వాదీ పార్టీకి చెందిన మచిలీషహర్ ఎంపీ ప్రియా సరోజ్‌తో నిశ్చితార్థం ప్రచారం జరిగింది. ఈ విషయంలో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. పెద్ద సంఖ్యలో నెటిజన్లు వారికి శుభాకాంక్షలు తెలుపుతూ వచ్చారు. అయితే, నిశ్చితార్థం వార్తలపై ఎంపీ ప్రియా సరోజ్ తండ్రి తుఫానీ సరోజ్ మీడియాతో మాట్లాడారు. నిశ్చితార్థం వార్తలు వట్టి పుకార్లేనని స్పష్టం చేశారు. వాటిని ఎవరూ నమ్మొద్దని.. అందులో ఏమాత్రం నిజం లేదన్నారు. టీమిండియా యువ ఆటగాడు రింకు సింగ్ గత రెండేళ్లుగా బ్యాట్‌తో రాణిస్తున్నాడు. త్వరలో ఇంగ్లాండ్‌తో జరుగనున్న టీ20 సిరీస్‌లో పాల్గొననున్నాడు. ఈ నెల 22 నుంచి ఇంగ్లాండ్‌తో సిరీస్ జరుగనున్న విషయం తెలిసిందే. ఇక ప్రియా సరోజ్ గతేడాది జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో గెలుపొందారు. బీజేపీ అభ్యర్థిపై 35వేలకుపైగా ఓట్ల తేడాతో గెలిచి పార్లమెంట్‌లో అడుగుపెట్టారు. పార్లమెంట్‌కు ఎన్నికైన రెండో పిన్న వయస్కురాలిగా నిలిచింది. ఆమె వసయు 26 సంవత్సరాలు మాత్రమే. ఆమె యూనివర్సిటీ ఆఫ్ ఢిల్లీ నుంచి బీఏ డిగ్రీతో పాటు నోయిడాలోని అమిటీ యూనివర్సిటీ నుండి ఎల్ఎల్‌బీ పట్టా అందుకున్నారు. ఆమె స్వస్థలం యూపీలోని వారణాసి. ప్రియా సరోజ్ తండ్రి తుఫానీ సరోజ్ సైతం మూడుసార్లు ఎంపీగా ఎన్నిక కాగా.. ప్రస్తుతం ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు.



## ఢిల్లీలో ఆయుష్మాన్ భారత్ అమలుకు సుప్రీం బ్రేక్..!
### ఢిల్లీ హైకోర్టు ఆదేశాలపై స్టే..!

దేశ రాజధాని ఢిల్లీలో ప్రధానమంత్రి ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మిషన్ పథకం అమలును నిలిపివేస్తూ సర్వోన్నత న్యాయస్థానం తీర్పు ఇచ్చింది. ఆయుష్మాన్ భారత్ విషయంలో కేంద్ర ఆరోగ్య మంత్రిత్వశాఖ, ఢిల్లీ ప్రభుత్వం ఒప్పందం చేసుకోవాలని గతంలో ఢిల్లీ హైకోర్టు ఉత్తర్వుల్లో ఆదేశించింది.దాంతో ఆయుష్మాన్ భారత్ పథకం అమలు చేయాల్సిన పరిస్థితి ఎదురైంది. దాంతో ఢిల్లీలోని ఆమ్ ఆద్మీ పార్టీ సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ అగస్టిన్ జార్జ్‌తో కూడిన ధర్మాసనం శుక్రవారం విచారణ జరిపింది. ఆయుష్మాన్ భారత్‌ను అమలు చేయడానికి ఒప్పందం చేసుకోవాలన్న ఢిల్లీ హైకోర్టు ఆదేశాలపై స్టే విధించింది. ఈ విషయంలో స్పందన చెప్పాలని కేంద్రంతో పాటు పలువురికి నోటీసులు జారీ చేసింది. ఢిల్లీ ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వి సుప్రీంకోర్టుకు హాజరయ్యారు. రాష్ట్ర జాబితాలోని 1,2, 18 ఎంట్రీల కింద కేంద్ర అధికారాలు పరిమితమని సింఘ్వి వాదించారు. అయితే హైకోర్టు తన ఉత్తర్వులో ఆరోగ్య రంగంలో ప్రభుత్వ అధికారాలను పునర్నిర్వచించిందని.. కేంద్ర ప్రభుత్వంతో ఢిల్లీ ప్రభుత్వం రాజీ పడాలని హైకోర్టు ఒత్తిడి చేస్తోందని సింఘ్వి వాదించారు. 2017లో ఢిల్లీ హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలైంది. దాంట్లో ఢిల్లీలోని ప్రభుత్వ ఆసుపత్రులలో ఐసీయూలు, వెంటిలేటర్ల లభ్యతపై ఆందోళన వ్యక్తం వ్యక్తం చేశారు. ఆ పిటిషన్‌లో పీఎం ఆయుష్మాన్ భారత్ పథకాన్ని సైతం అమలు చేయాలని డిమాండ్ చేశారు. దాంతో పథకాన్ని పూర్తిగా అమలు చేసేందుకు కేంద్రం, ఢిల్లీ ప్రభుత్వం మధ్య ఓ ఒప్పందం చేసుకోవాలని హైకోర్టు ఆదేశించింది.

# ఇక నాన్‌స్టాప్ నవ్వులే..

అజయ్ దేవ్‌గణ్ కథానాయకుడిగా పదమూడేళ్ల కిత్రం వచ్చిన 'సన్ ఆఫ్ సర్దార్' చిత్రం ప్రేక్షకులకు చక్కటి వినోదాన్ని పంచింది. రాజమౌళి 'మర్యాద రామన్న'కు రీమేక్ ఇది. ఇప్పుడీ సినిమాకు సీక్వెల్‌గా 'సన్నాఫ్ ఆఫ్ సర్దార్ 2' రాబోతుంది. తొలిభాగంలో సోనాక్షి సిన్హా కథానాయికగా నటించగా సీక్వెల్‌లో ఆమె స్థానాన్ని మృణాల్ ఠాకూర్ భర్తీ చేస్తున్నది. సంజయ్‌దత్ మినహా సీక్వెల్‌లో అందరూ కొత్త తారలే కనిపిస్తారని మేకర్స్ తెలిపారు. ఈ సినిమా చిత్రీకరణ దాదాపు పూర్తి కావొస్తున్నది. జూలై 25న విడుదల చేయబోతున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ఈ సీక్వెల్‌పై భారీ అంచనాలున్నాయని, వాటికి తగ్గట్లుగా నాన్‌స్టాప్ కామెడీతో పాటు రోమాంచితమైన యాక్షన్ ఘట్టాలతో చిత్రాన్ని తీర్చిదిద్దామని దర్శకుడు విజయ్ కుమార్ అరోరా తెలిపారు. గత కొంతకాలంగా బాలీవుడ్‌లో మంచి బ్రేక్‌కోసం ఎదురుచూస్తున్న మృణాల్ ఠాకూర్ సైతం ఈ సినిమాపై ఎన్నో ఆశలు పెట్టుకొని ఉంది. తొలిసారి అజయ్‌దేవ్‌గణ్ సరసన నటించడం మరచిపోలేని అనుభూతినిస్తున్నదని ఆమె ఆనందం వ్యక్తం చేసింది. ఈ చిత్రాన్ని జీ స్టూడియో స్, అజయ్‌దేవ్‌గణ్ ఫిల్మ్స్ తెరకెక్కిస్తున్నాయి.






# కంగనా ఈజ్ ఇందిరా..

## కంగనారనౌత్ ఎమర్జెన్సీ సినిమాకు నేషనల్ అవార్డ్ పక్కా..!




బాలీవుడ్‌లో ఉన్న సెల్ఫ్‌మేడ్ లేడీ యాక్టర్లలో టాప్‌లో ఉంటుంది కంగనారనౌత్. గ్లామరస్ పాత్రలతోపాటు పర్‌ఫార్మెన్స్ ఓరియెంటెడ్ సినిమాలతో సూపర్ ఫ్యాన్ బేస్ సంపాదించుకుంది. చాలా కాలంగా మంచి బ్రేక్ కోసం ఎదురుచూస్తున్న ఈ యాక్టర్ కమ్ పొలిటిషియన్ తాజాగా ఎమర్జెన్సీ సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చింది. ఈ చిత్రాన్ని దివంగత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ పాలనలో 1975 జూన్ 25 నుండి 1977 వరకు కొనసాగిన ఇండియన్ ఎమర్జెన్సీ ఆధారంగా తెరకెక్కించారు. ఎమర్జెన్సీ సమయంలో పౌరహక్కుల సస్పెన్షన్, ఇందిరా గాంధీ వ్యతిరేకుల అరెస్టుతోపాటు పలు కీలక పరిణామాలు చోటుచేసుకున్నాయని తెలిసిందే. ఎమర్జెన్సీ టైంలో ఇందిరాగాంధీకి వ్యతిరేకంగా నిలబడ్డ ప్రముఖ రాజకీయ వేత్త జయప్రకాశ్ నారాయణ్ (జేపీ) పాత్రలో పాపులర్ బాలీవుడ్ దర్శకనిర్మాత అనుపమ్ ఖేర్ నటించగా.. అటల్ బిహారీ వాజ్‌పేయిగా శ్రేయాస్ తల్పడే, భూమికా చావ్లా ఇతర కీలక పాత్రలు పోషించారు. పొలిటికల్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కిన ఈ చిత్రంలో కంగనారనౌత్ ఇందిరాగాంధీ పాత్రలో నటించింది. నేడు (జనవరి 17న) ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదలైంది. ఓ వైపు లీడ్ రోల్‌లో నటిస్తూనే.. మరోవైపు డైరెక్టర్‌గా మెగాఫోన్ పట్టింది. మరి కంగన రనౌత్ ఎమర్జెన్సీ గురించి నెట్టింట టాక్ ఎలా ఉందో తెలుసుకుందాం. కంగనారనౌత్ ఇందిరా గాంధీ పాత్ర పోషించడమే కాదు. ఆమె బాడీ లాంగ్వేజ్, వాయిస్, ఉనికి అచ్చు ఇందిరా గాంధీని దింపేశాయి. భారత చరిత్రలో అత్యంత చీకటి సమయాల్లో ఒకటి ఎమర్జెన్సీ . కొన్ని సన్నివేశాలు అసౌకర్యంగా అనిపించాయి. సంజయ్ గాంధీగా విశాక్ నాయర్ అద్భుతంగా నటించారు. ఇది పక్కా పొలిటికల్ మూవీ. ఇప్పటివరకు భారతీయ రాజకీయ నాయకులపై తీసిన సినిమాల్లో అత్యుత్తమ బయోపిక్ ఇది. ఓ వైపు నటిగా.. మరోవైపు దర్శకురాలిగా కంగనా రనౌత్ అద్భుతంగా మెప్పించింది. నేషనల్ అవార్డు పక్కా. సినిమాలోని ప్రతి ఒక్కరూ అద్భుతంగా నటించారు. సంజయ్ గాంధీగా నటించిన విశాఖ నాయర్‌ను ప్రత్యేకంగా ప్రశంసించాల్సిందే. శ్రేయాస్ తల్పడే, అనుపమ్ ఖేర్ అద్భుతంగా నటించారు. కంగనా ఇందిరే, ఇందిరే కంగనా. ఎమర్జెన్సీలో భారత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ మేడమ్ పాత్రలో కంగనారనౌత్ అద్భుతంగా రాణించిన తీరు చూసిన తర్వాత మీకు అనిపించేది ఇదే. మేకింగ్ అద్భుతం. డ్రామా ఇంటెన్సివ్‌గా ఉంది. భారతదేశ చరిత్రలోని కీలకమైన దశలో ప్రాతినిధ్యం వహించిన ఒక మానవతామూర్తిని.. ముఖ్య భూమిక పాత్ర పోషించిన సంఘటనలను కూడా వివరిస్తుంది. అనుపమ్ ఖేర్, శ్రేయాస్ తల్పడే, సతీష్ కౌశిక్, మిళింద్ సోమన్, విశాక్ నాయర్ లాంటి దిగ్గజ నటులతో చెప్పిన స్టోరీ టెల్లింగ్ బాగుంది. ఈ సినిమా సాంకేతిక అంశాలపై కంగనాకు ఉన్న పట్టును చూపిస్తుంది. దర్శకురాలిగా, నటిగా కంగనా బాగానే మెప్పించింది. మీరు చరిత్రలోని కీలక భాగాన్ని సిల్వర్ స్క్రీన్‌పై చూడాలనుకుంటే ఎమర్జెన్సీకి వెళ్లొచ్చు.

# పుష్పరాజ్‌కి చైన్ తిరిగి ఇచ్చిన అన్నయ్య..



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ప్రధాన పాత్రలో నటించిన రీసెంట్ బ్లాక్ బస్టర్ చిత్రం 'పుష్ప 2 ది రూల్'. సుకుమార్ దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమాలో రష్మిక కథానాయికగా నటించింది. డిసెంబర్ 05న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపిస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే రూ.1850 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టిన ఈ చిత్రం రూ.2000 కోట్ల దిశగా దూసుకెళుతుంది. అయితే ఈ సినిమాకి సంబంధించి రీలోడెడ్ వెర్షన్ విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ సినిమాలో విడుదలకు ముందు డిలీట్ చేసిన 20 నిమిషాలను మేకర్స్ ఈరోజు యాడ్ చేశారు. ముందుగా జనవరి 11న యాడ్ చేద్దామనుకున్నా అనుకోని కారణాల వలన జనవరి 17కి వాయిదా వేసింది. తాజాగా 20 నిమిషాల డిలీటెడ్ సీన్స్ థియేటర్ వెర్షన్‌లో కలిపింది.అయితే ఈ సీన్స్‌లో ఒక హైలెట్ సీన్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఆ సీన్ ఎంటంటే.. పుష్ప పార్ట్ 1లో.. పుష్ప రాజ్ (అల్లు అర్జున్) మెడలో ఉన్న లాకెట్‌ను అతడి అన్నయ్య (అజయ్) కోపంతో తీసుకోని వెళతాడు. అయితే అదే చైన్‌ను తీసుకువచ్చి పార్ట్ 2 క్లైమాక్స్‌లో పుష్పరాజ్ మెడలో వెస్తాడు అజయ్. ఈ సన్నివేశాన్ని విడుదల ముందు కట్ చేశారు మేకర్స్. మరోవైపు సుకుమార్ ఈ విషయం ఎలా మార్చిపోయాడు అంటూ విడుదల తర్వాత దీనిపై చర్చ కూడా జరిగింది. అయితే కొత్తగా యాడ్ చేసిన వాటిలో ఈ సీన్ కూడా ఉండడంతో ఫ్యాన్స్ ఫుల్ ఖుషి అవుతున్నారు.

# ఓటీటీలోకి వచ్చేసిన పాతాల్ లోక్ సీజన్ 2..



కరోనా లాక్‌డౌన్ టైంలో వచ్చి బ్లాక్ బస్టర్ అందుకున్న వెబ్ సిరీస్‌లలో పాతాల్ లోక్ ఒకటి. క్రైమ్ థ్రిల్లర్‌గా వచ్చిన ఈ వెబ్ సిరీస్‌ను స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లి భార్య నటి అనుష్కా శర్మ నిర్మించగా.. జైదీప్ అహ్లావత్, అభిషేక్ బెనర్జీ, స్వస్తిక ముఖర్జీ, గుల్ పనాగ్ తదితరులు ఈ సిరీస్‌లో కీలక పాత్రలో నటించారు. హాథీ రామ్ చౌదరిగా పోలీస్ ఇన్‌స్పెక్టర్ పాత్రలో జైదీప్ అహ్లావత్ మంచి మార్కులు సంపాదించాడు. అయితే ఈ వెబ్ సిరీస్‌కి సీక్వెల్ తీసుకువస్తున్నట్లు మేకర్స్ ప్రకటించిన విషయం తెలిసిందే. పాతల్ లోక్ సీజన్ 2 అంటూ రాబోతున్న ఈ సిరీస్‌లో కూడా లీడ్ రోల్స్‌లో జైదీప్ అహ్లావత్‌తో పాటు, ఇష్వాక్ సింగ్, తిలోతమా షోమ్, గుల్ పనాగ్ నటిస్తున్నారు. ఇప్పటికే సీజన్‌కి సంబంధించిన ట్రైలర్‌ను విడుదల చేయగా.. ఫుల్ రెస్పాన్స్ అందుకుంది. ఇదిలావుంటే తాజాగా ఈ సిరీస్ ఓటీటీలోకి వచ్చేసింది. ప్రముఖ ఓటీటీ వేదిక అమెజాన్ ప్రైమ్ వీడియో వేదికగా ఈ సిరీస్ ప్రస్తుతం స్ట్రీమింగ్ అవుతుంది. గత సీజన్‌లో మావోయిస్ట్ బ్యాక్‌గ్రౌండ్ స్టోరీతో వచ్చిన పాతాల్ లోక్.. ఈ సీజన్‌లో నాగాలాండ్ రెబల్స్ కాన్సెప్ట్‌తో ప్రేక్షకుల ముందుకు వచ్చారు.

# క్రీడా వార్తలు | SPORTS NEWS



# ఫిబ్రవరిలో డబ్ల్యూపీఎల్..

## వడోదరలో మొదలై.. ముంబైలో ముగియనున్న టోర్నీ

### నాలుగు నగరాల్లో నిర్వహణ వడోదర, లక్నోకు అవకాశం

### ఫిబ్రవరి 14న మొదలు.. 15న ఫైనల్

**ముంబై:** అమ్మాయిల ధనాధన్ క్రికెట్‌కు రంగం సిద్ధమైంది. మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్) 3వ సీజన్ షెడ్యూల్ వచ్చేసింది. వచ్చే నెల 14 నుంచి మార్చి 15 దాకా నెల రోజుల పాటు పొట్టి క్రికెట్ వినోదాన్ని డబ్ల్యూపీఎల్ అందించనుంది. ఈ మేరకు భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) గురువారం డబ్ల్యూపీఎల్3 షెడ్యూల్‌ను ప్రకటించింది. 20 లీగ్ మ్యాచ్‌లు, 2 నాకౌట్ మ్యాచ్‌లు (మొత్తం 22) జరుగబోయే ఈ మెగా టోర్నీని వడోదర, బెంగళూరు, లక్నో, ముంబై నగరాలలో నిర్వహించనున్నారు. గతేడాది ఢిల్లీ, బెంగళూరు, ముంబైలలో ఈ టోర్నీని నిర్వహించగా తాజాగా ఢిల్లీ స్థానంలో వడోదర, లక్నో చేరాయి. ఫిబ్రవరి 14న డిఫెండింగ్ చాంపియన్ రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) గుజరాత్ జెయింట్స్‌తో మ్యాచ్‌తో టోర్నీ ప్రారంభం కానుంది.

### వడోదరలో మొదలై.. ముంబైలో ముగిసి..

ఫిబ్రవరి 14న బరోడా (వడోదర)లో కొత్తగా నిర్మించిన బీసీఏ స్టేడియంలో తొలి ఆరు మ్యాచ్‌లు జరుగనున్నాయి. ఐదు జట్లూ ఇక్కడ నుంచే తమ టైటిల్ వేటను మొదలుపెడతాయి. ఫిబ్రవరి 21 నుంచి బెంగళూరుకు షిఫ్ట్ అయ్యే ఈ టోర్నీలో మార్చి 1 వరకు 8 మ్యాచ్‌లు జరుగుతాయి. మార్చి 3 నుంచి 8 దాకా లక్నో.. 4 మ్యాచ్‌లకు ఆతిథ్యమివ్వనుండగా 10 నుంచి టోర్నీ ముంబైలో జరుగుతుంది. ఆఖరి రెండు లీగ్ మ్యాచ్‌ల అనంతరం 13న ఎలిమినేటర్, 15న ఫైనల్ మ్యాచ్‌కు ముంబైలోని సీసీఐ స్టేడియం వేదిక కాబోతోంది. డబుల్ హెడర్స్, మధ్యాహ్నం మ్యాచ్‌లు ఏమీ లేని డబ్ల్యూపీఎల్-3లో మ్యాచ్‌లన్నీ రాత్రి 7:30 గంటల నుంచి మొదలవనున్నాయి.

# టీమ్‌ఇండియాలో ప్రక్షాళన షురూ.. పది పాయింట్లతో బీసీసీఐ పాలసీ

## నిబంధనలు మరింత కఠినతరం



**ముంబై:** గత నాలుగైదు నెలలుగా టెస్టులలో అత్యంత చెత్త ప్రదర్శన, ఐసీసీ వరల్డ్ టెస్ట్ చాంపియన్‌షిప్ (డబ్ల్యూటీసీ) ఫైనల్ బెర్తును దక్కించుకోవడంలో విఫలమవడం, డ్రెస్సింగ్ రూమ్‌లో విభేదాలు, సీనియర్ల పేలవ ఆటతీరు నేపథ్యంలో బీసీసీఐ జట్టులో ప్రక్షాళనకు శ్రీకారం చుట్టింది. భారత జట్టు ఆస్ట్రేలియా నుంచి తిరిగొచ్చాక.. కెప్టెన్ రోహిత్ శర్మ, హెడ్‌కోచ్ గౌతం గంభీర్‌తో పాటు కొంత మంది బోర్డు ముఖ్యులతో బీసీసీఐ సమీక్షా సమావేశం నిర్వహించింది.

ఈ సమావేశంలో గంభీర్.. జట్టు ప్రక్షాళనలో భాగంగా పలు కీలక సూచనలు చేశాడు. వీటన్నింటినీ పరిగణనలోకి తీసుకుంటూ బీసీసీఐ గురువారం పది పాయింట్లతో కఠినమైన కొత్త పాలసీని తీసుకొచ్చింది. దీని ప్రకారం క్రికెటర్లందరూ ఈ నిబంధనలకు కట్టుబడి ఉండాలని బోర్డు స్పష్టంగా పేర్కొంది. ఇందుకు ఎవరూ అతీతులు కారని తెలిపింది. దేశవాళీ టోర్నీల్లో ప్రతీ ఒక్కరూ ఆడాల్సిందేనన్న బోర్డు.. జాతీయ జట్టుకు ఎంపికయ్యేందుకు ప్రదర్శనను పరిగణనలోకి తీసుకుంటామని కుండబద్దలు కొట్టింది. దేశవాళీల ద్వారా స్థానిక యువతకు స్టార్ క్రికెటర్లతో ఆడే అవకాశం లభిస్తుందని, తద్వారా వారి అనుభవం పనికొస్తుందని పేర్కొంది. ప్లేయర్లందరూ విడివిడిగా గాకుండా.. జట్టుతో కలిసి ప్రయాణించాల్సిందే. దీంతో ప్లేయర్ల మధ్య సంబంధాలు మరింత మెరుగుపడుతాయి. ఒకవేళ ఫ్యామిలీతో కలిసి ప్రయాణించాలంటే అందుకు తగ్గట్లు ముందస్తుగా చీఫ్ కోచ్ లేదా సెలెక్షన్ కమిటీ అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. బ్యాగేజీ విషయంలోనూ ప్లేయర్లందరూ నిబంధనలకు కట్టుబడి ఉండాలి. ఒకవేళ పరిమితికి మించిన బరువు ఉంటే సదరు ప్లేయర్ అందుకు కావాల్సిన మొత్తాన్ని భరించాల్సి ఉంటుంది. దీని ద్వారా లగేజీని ఒక క్రమపద్ధతిలో నిర్వహించడంతో పాటు అనవసరపు ఖర్చులు తగ్గించేందుకు వీలు అవుతుందని పేర్కొంది. ఇలా వెళ్లాల్సిన పర్యటన బట్టి బరువు కేటాయింపులు చేసింది. ప్లేయర్లు తమ వ్యక్తిగత సిబ్బంది (వ్యక్తిగత మేనేజర్లు, చెఫ్స్, అసిస్టెంట్స్, సెక్యూరిటీ)ని ఆయా పర్యటనలకు తీసుకురావడంపై బోర్డు కఠిన నిబంధనలు పెట్టింది. బోర్డు అనుమతి లేనిదే ఇప్పటి నుంచి ఇవి సాధ్యం కాదు. షెడ్యూల్ ప్రాక్టీస్ ముగిసే వరకు ప్లేయర్లందరూ వేచి చూడాల్సిందే. ప్రాక్టీస్ అయిపోయిన వెంటనే వెళ్లడానికి వీలులేదు. అందరూ కలిసి ప్రయాణించాల్సిందే. దీంతో సభ్యుల మధ్య మెరుగైన సంబంధాలు నెలకొల్పే ఆస్కారముంటుంది. పర్యటనల సందర్భంగా ప్లేయర్లు ఎలాంటి వ్యక్తిగత షూట్‌లు, ఎండార్స్‌మెంట్‌లలో పాల్గొనేందుకు వీలు లేదు. దీని ద్వారా ఆటపై ఏకాగ్రత దెబ్బతినే అవకాశాలు ఉన్నాయి. భారత్ అవతల 45 రోజుల కంటే ఎక్కువగా ఉండే పర్యటనల్లో రెండు వారాల పాటు ప్లేయర్ల కుటుంబసభ్యులకు అనుమతి ఇస్తారు. ప్లేయర్లతో పాటు విజిటర్లకు బీసీసీఐ వసతి ఏర్పాటు చేస్తుంది. మిగతావి సదరు ప్లేయర్ చూసుకోవాల్సి ఉంటుంది. అదీ కూడా పర్యటన మొత్తమ్మీద ఒక్కసారికే అనుమతి ఉంటుంది. ఏదైనా కోచ్, కెప్టెన్, ఆపరేషన్స్ జీఎం అనుమతి లేకుండా సాధ్యం కాదు. బీసీసీఐ అధికారిక షూటింగ్‌లకు ప్లేయర్లందరూ ఎప్పుడు అందుబాటులో ఉండాల్సిందే. క్రికెట్ అభివృద్ధికి ఇలాంటి దోహదం చేస్తాయని తెలిపింది. షెడ్యూల్ కంటే ముందే మ్యాచ్‌లు, సిరీస్‌లు అయిపోయినా ముందే బయల్దేరి వెళ్లే అవకాశం లేకుండా అందరూ ఒకే సమయంలో ప్రయాణించేలా నిబంధనలు మార్చారు.


# 5 కిలోల బియ్యం, బ్రష్‌లు, సబ్బులు..

## వాంఖడే గ్రౌండ్స్‌మెన్‌కు ఎంసీఏ బహుమతులు



**ముంబై:** ప్రపంచ క్రికెట్‌లో అత్యంత సంపన్న బోర్డు బీసీసీఐ కాగా రాష్ట్రాల క్రికెట్ అసోసియేషన్‌ల పరంగా చూస్తే ముంబై క్రికెట్ అసోసియేషన్ (ఎంసీఏ)ది ప్రత్యేక స్థానం. దేశవాళీలో ముంబై జట్టుకు, అక్కడి ఆటగాళ్లకు జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు ఉంది. సంపాదనపరంగా ఎంసీఏకు ఆదాయం తక్కువేమీ కాదు. ఇటీవలే ఎంసీఏ ప్రఖ్యాత వాంఖడే క్రికెట్ మైదానం స్వర్ణోత్సవ వేడుక సందర్భంగా.. స్టేడియం నిర్వహణను చూసుకునే గ్రౌండ్ సిబ్బందికి 'సత్కారం' పేరుతోఎంసీఏ ఇచ్చిన బహుమతులపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. 'జంబో గిఫ్ట్ హ్యాంపర్' పేరిట 178 మంది వాంఖడే సిబ్బందికి ఎంసీఏ పంపిణీ చేసిన ఆ కిట్‌లో.. ఐదు కిలోల బియ్యం, ఐదు కిలోల పప్పు, ఒక టీ షర్ట్, తువ్వాలు, పెన్నులు, సబ్బులు, కొబ్బరి నూనె, దువ్వెన, టూత్ బ్రష్, పేస్ట్, గొడుగు, బెడ్‌షీట్ వంటి కిరాణా కొట్టు సామాన్లున్నాయి. ఇది చూసిన సిబ్బంది అవాక్కై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

# రాష్ట్రపతి చేతుల మీదుగా ఖేల్ రత్న అందుకున్న షూటర్ మనూభాకర్, చెస్ చాంపియన్ గుకేశ్



**న్యూఢిల్లీ:** ఒలింపిక్స్ మెడలిస్ట్ షూటర్ మనూ భాకర్, చెస్ వరల్డ్ చాంపియన్ డీ గుకేశ్.. ఇవాళ మేజర్ ధ్యాన్ చంద్ ఖేల్ రత్న అవార్డులు అందుకున్నారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్మ చేతుల మీదుగా ఆ అవార్డులను స్వీకరించారు. రాష్ట్రపతి భవన్‌లో ఈ వేడుక జరిగింది. హాకీ కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్, పారాలింపిక్ గోల్డ్ విన్నింగ్ హైజంపర్ ప్రవీణ్ కుమార్ కూడా ఖేల్ రత్న పురస్కారాలను అందుకున్నారు. 22 ఏళ్ల షూటర్ మనూ భాకర్ .. ఒకే ఒలింపిక్స్‌లో రెండు మెడల్స్ గెలిచిన తొలి భారతీయ క్రీడాకారిణిగా నిలిచింది. గత ఏడాది ఆగస్టులో జరిగిన క్రీడల్లో ఆమె 10మీ ఎయిర్ పిస్తోల్, 10మీ ఎయిర్ పిస్తోల్ మిక్స్‌డ్ టీం ఈవెంట్లలో బ్రాంచ్ మెడల్ గెలుచుకున్నది. ఇక 18 ఏళ్ల చెస్ చాంపియన్ గుకేశ్.. యువ ప్రపంచ చాంపియన్ అయ్యాడు. చైనాకు చెందిన డింగ్ లీరెన్‌ను ఓడించి ఆ టైటిల్ అందుకున్నాడు. విశ్వనాథన్ ఆనంద్ తర్వాత ఆ ఘనత సాధించిన రెండో చెస్ క్రీడాకారుడిగా నిలిచాడు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY KANDI RAMACHANDRA REDDY, printed at SRI MATHA PRINTERS, H.NO.1-1-562/1, GANDHI NAGAR, HYDERABAD. Telangana- 500020, PUBLISHED AT 43/A, MLA Colony, Road No. 12, Banjara Hills, Hyderabad. Telangana- 500034. RNI NO : APTEL/2003/09316. PH NO : 7436939999, Email : mahaapatrika@gmail.com